నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
గురువారం | 25 ఏప్రిల్ 2024 | పేజీలు 8

### ఈనెల 26న శ్రీశైల క్షేత్రంలో
# కుంభోత్సవం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కల్యాణం కోసం శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబాదేవి వారికి ఈ నెల 26న జరుగనున్న ది.ప్రతి సంవత్సరం చైత్రమాసంలో అమ్మవారికి సాత్త్విక బలిని సమర్పించేందుకు పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారాలలో (ఏరోజు ముందుగా వస్తే ఆ రోజున ఈ ఉత్సవం నిర్వహించబడుతోంది.ఈ సంవత్సరం పౌర్ణమి తరువాత శుక్రవారం రావడం జరిగింది.ఈ ఉత్సవంలో అమ్మవారికి

మిగతా 2లో

# 74 మంది అభ్యర్థుల నామినేషన్లు

- నంద్యాల అసెంబ్లీకి 13 నామినేషన్లు



పార్లమెంట్ అభ్యర్థిగా తన నామినేషన్‌ను కలెక్టర్‌కు దాఖలు చేస్తున్న లక్ష్మీ నరసింహ యాదవ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నామినేషన్ల ఘట్టం ముగింపు దగ్గర పడుతున్న కొద్ది నామినేషన్లు వేసే వారి సంఖ్య పెరుగుతూనే ఉన్నది. ఈనెల 18వ తేదీ నుంచి మొదలైన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం 74 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి శ్రీనివాసులు తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గానికి 12 మంది అభ్యర్థులు, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు 62 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని తెలిపారు.

**17-నంద్యాల పార్లమెంట్ నియో జకవర్గం :** వైయస్సార్ సీపీ పార్టీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, నీతి నిజాయితీ పార్టీకి రామకృష్ణారెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా డి.స్వామినాయక్, వి.మధుసూధన్‌రెడ్డి, బి.శ్రీనివాసులు, ఫక్కీరెడ్డి, బీసీ రామనాథరె డ్డి, మహమ్మద్ అతావుల్లాస్ ఖాన్‌లు, బహు జన సమాజ్ పార్టీకి చిన్న మౌలాలి, తెలుగు దేశం పార్టీకి బైరెడ్డి శబరి, కాంగ్రెస్ పార్టీకి జే.లక్ష్మీనరసింహ యాదవ్, సమాజ్‌వాది పార్టీకి సి.పాండు రంగయాదవ్‌లు దాఖలు చేశారు.

**134 - ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం :** వైయస్సార్ పార్టీకి గంగుల బ్రిజేంద్రరెడ్డి , సారిక గంగుల రెండు సెట్లు, జై భీమ్‌రావు భారత్ పార్టీకి దారా శేఖర్, కాంగ్రెస్ పార్టీకి చాకలి పుల్లయ్యలు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

మిగతా 2లో



కోట్ల నామినేషన్ కు పోటెత్తిన జనం

### నీతికి అవినీతికి మధ్య జరిగే యుద్ధమే
# డోన్ ఎన్నికలు

- మంత్రి బుగ్గనకు ఓటమి పట్టుకుంది..
- అధికారంలోకి వచ్చాక డోన్ నియోజకవర్గాన్ని కర్నూలులో కలపడానికి కృషి చేస్తా..
- డోన్ నియోజకవర్గ ప్రజలతో కోట్ల కుటుంబానికి ఎనలేని బంధం
- రైతు కుటుంబంలో పుట్టాను.. రైతులకు ఏం కష్టం రానివ్వను..
- డోన్,ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేందుకు కృషి చేస్తా..
- నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు నామినేషన్‌కు స్వచ్ఛందంగా తరలివచ్చారు..
- మీ అభిమానాన్ని ఎప్పటికి మరవలేను..
- డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి

**డోన్, మేజర్ న్యూస్ :** నీతికి అవినీతికి మధ్యనే డోన్‌లో ఎన్నికలు జరుగుతున్నాయని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి బుధవారం నిరాడంబరంగా నామినేషన్ వేశారు. అంతకు ముందు ఆయన పార్టీ కార్యాలయంలో కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. అదే సమయంలో డోన్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్థానికులుఅక్కడి ఆలయాలు, చర్చి,మసీదుల్లో ఆయన విజయం కోసం ప్రార్థించారు. అనంతరం కొంత మంది నాయకులు, అభిమానులతో కలిసి పాదయాత్రగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలను అందించారు. తన విజయం

మిగతా 2లో



నామినేషన్ దాఖలు చేస్తున్న డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి

### ఎంపీ సహా ఏడు అసెంబ్లీ స్థానాల్లో
# గెలుస్తాం



కర్నూలు పార్లమెంట్ స్థానానికి వైఎస్సాఆర్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న బీవై.రామయ్య యాదవ్.చిత్రంలో పార్టీ రాష్ట్ర నాయకుడు రామ సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ వున్నారు

- వైయస్ఆర్‌సిపి కర్నూలు అభ్యర్థి బి.వై. రామయ్య నామినేషన్ దాఖలు
- హాజరైన రీజనల్ కో..ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ
- సంక్షేమం, అభివృద్ధే ప్రచార అస్త్రాలు జగన్ మాట ఇచ్చాడంటే
- తప్పడనేది ప్రజలకు ధృడమైన నమ్మకం

3లో

### అట్టహాసంగా కర్నూల్ వైసీపీ అభ్యర్థిగా
# నామినేషన్ వేసిన ఇంతియాజ్

- మండుటెండలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న జనం
- ప్రధాన కూడళ్లలో భారీ క్రేన్లతో గజమాలలతో స్వాగతం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూల్ వైసీపీ అభ్యర్థి ఏ ఎండి ఇంతియాజ్ బుధవారం తన నామినేషన్ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నందు రిటర్నింగ్ అధికారి భార్గవతేజకు దాఖలు చేశారు. ఉదయం తొమ్మిది గంటలకు స్వర్గీయ డా.ఇస్మాయిల్ స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి సర్వమత ప్రార్థనలు జరిపిన తర్వాత నగరంలోని జమ్మి చెట్టు ప్రాంతానికి చేరుకున్నారు. ఆయనతోపాటు కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు అహమ్మద్ అలీఖాన్, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బి వై రామయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్

మిగతా 4లో



కర్నూలు అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేస్తున్న వైకాపా అభ్యర్థి ఇంతియాజ్ బాషా. చిత్రంలో వైకాపా కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్య యాదవ్,తాజా ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్ వీ మోహన్ రెడ్డి, వైకాపా నేత అలీఖాన్ తదితరులు వున్నారు

సూర్య


# 74మంది అభ్యర్థుల నామినేషన్లు

(మొదటి పేజి తరువాయి)

**135 – శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం :** సమాజ్‌వాది పార్టీకి వై.మధు, స్వతంత్ర అభ్యర్థులుగా ఈశ్వర్‌రెడ్డి, కుమార్ జయకుమార్ స్వామి, ఎం.నాగమల్లికార్జునరెడ్డిలు, తెలుగుదేశం పార్టీకి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నేషనల్ మహాసభ పార్టీకి జి.మల్లికార్జున, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీకి ఎన్ మహ్మద్ యూనిస్, నవభారత్ నిర్మాణ సేవా పార్టీకి కె.మధుగౌడ్, బై భీం రావు భారత్ పార్టీకి ఎం.సుస్మితలు దాఖలు చేశారు.

**136 – నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం :** వైయస్సార్ సీపీ పార్టీ దారా సుధీర్ రెండు సెట్లు, మూడు సెట్లు తెలుగుదేశం పార్టీకి జి.జయసూర్య, బండి జయరాజు కాంగ్రెస్ పార్టీకి టి.నాగరాజు, తోగూరు ఆర్థర్ రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా ఎం.నాగలింగంలు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**139 – నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం :** వైయస్సార్ పార్టీకి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి గోపవరం గోకుల్‌కృష్ణారెడ్డి, సమాజ్‌వాది పార్టీకి షేక్‌ఫరిదాబి(రెండు సెట్లు), స్వతంత్ర అభ్యర్థులుగా కవి విక్రమ్ బాబు, పి.చిన్నరాజు, షేక్ రియాజ్‌లు, తెలుగుదేశం పార్టీకి ఎన్ఎండి ఫరూక్, నవభారత నిర్మాణ సేవా పార్టీకి ఆదినారాయణరెడ్డి, భారత చైతన్య యువజన పార్టీకి సి.సుధాకర్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి షేక్‌బాబాఫకృద్దీన్, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియాకు షేక్‌మహమ్మద్ ఫాజిల్, జైబీంరావు భారత్ పార్టీకి కె.సిచెన్నయ్యలు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**140 –బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం :** వైయస్సార్ పార్టీకి కాటసాని రామిరెడ్డి, కాటసాని జయమ్మ, తెలుగుదేశం పార్టీకి బీసీ జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి జి.పుల్లయ్యలు, స్వతంత్ర అభ్యర్థులుగా అంబటి రవికుమార్‌రెడ్డి, ఆకుల వెంకటనాగిరెడ్డి, అందనం దేవరాజు, కప్పెట వెంకటశివారెడ్డి, ఎల్లల రామచంద్రారెడ్డి, తలారి వెంకట శ్రీనివాసులు, ఈడిగ గురు ప్రదీప్‌లు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**141 – డోన్ అసెంబ్లీ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీకి కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మలు, స్వతంత్ర అభ్యర్థులుగా ఆవుల మహేష్, జరదొడ్డి చిన్న జయరాముడు, బిఎంబి కృష్ణ ప్రసాద్, కొనికంటి శ్రీనివాస్‌రెడ్డి, చెన్నారెడ్డి గారి శేషాచలం రెడ్డి, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి రామచంద్రారెడ్డి, మద్దిలేటి, పోలూరు నాగేంద్రబాబులు, వైయస్సార్‌సీపీ పార్టీకి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామిలు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి

**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ ఫథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర లింగారెడ్డి అన్నారు.బుధవారం నందికొట్కూరు పట్టణం 10వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు . ఇంటింటికి తిరిగి బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే మన భవిష్యత్ తరాల భవిష్యత్ కు గ్యారెంటీ ఉంటుందని తెలియజేసారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారని ,రైతులకు అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందుతుందని ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అదేవిధంగా తల్లికి వందనం ద్వారా స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థి ఏడాదికి 15000 ఇస్తారని అన్నారు .మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య వేసి గెలిపించాల్సిందిగా కోరారు.10 వ వార్డు టిడిపి నాయకులూ లింగమయ్య,టిడిపి నాయకులూ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, పాణ్యం వేణుగోపాల్,గని,పల్లె విజ్జి, సురేంద్ర, భరత్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఎల్లేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు మీనాక్షి దేవి , రూబియా, పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రంలో ఈనెల 26న కుంభోత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కల్యాణం కోసం శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబాదేవి వారికి ఈ నెల 26న జరుగనున్నది.ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో అమ్మవారికి సాత్త్వికబలిని సమర్పించేందుకు పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారాలలో (ఏరోజు ముందుగా వస్తే ఆ రోజున ఈ ఉత్సవం నిర్వహించబడుతోంది.ఈ సంవత్సరం పౌర్ణమి తరువాత శుక్రవారం రావడం జరిగింది.ఈ ఉత్సవంలో అమ్మవారికి గుమ్మడికాయలు,కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నపురాశి మొదలైనవి అమ్మవారికి సాత్వికబలిగా సమర్పించబడుతాయి.ముందుగా ప్రాత:కాలపూజల అనంతరం అమ్మవారికి ఆలయ అర్చకులు నవావరణపూజ,త్రిశతి,ఖడ్గమాల, అష్టోత్తర శతనామ కుంకుమపూజలను, జపపారాయణలను నిర్వహిస్తారు.

**కొబ్బరికాయలు - గుమ్మడికాయల సమర్పణ :** శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కొబ్బరికాయలు,నిమ్మకాయలు, గుమ్మడికాయలు మొదటి విడత సాత్విక బలిగా సమర్పిస్తారు.ఈ సందర్భంగా హరిహరరాయ గోపుర ద్వారం వద్ద గల మహిషాసురమర్థిని అమ్మవారికి (కోటమ్మవారికి) ప్రత్యేకపూజాదికాలను జరిపించి సాత్త్వికబలిగానే కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతుంది.

**శ్రీ స్వామివారికి అన్నాభిషేకం :** కుంభోత్సవంలో భాగంగా భాగంగానే సాయంకాలం శ్రీమల్లికార్జున స్వామివారికి ప్రదోషకాలపూజల అనంతరం అన్నాభిషేకం జరిపించబడుతుంది. అనంతరం శ్రీస్వామి వారి ఆలయద్వారాలు మూసివేయబడుతాయి.

**కుంభహారతి :** అమ్మవారికి ఎదురుగా ప్రదక్షిణ మండపములో అన్నాన్ని కుంభరాశిగా వేయబడుతుంది. అదేవిధంగా సింహ మండపం వద్ద కూడా భక్తులు అమ్మవారికి కుంభరాశిని సమర్పిస్తారు. తరువాత సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీవేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతిని సమర్పించడంతో ఉత్సవంలోని ప్రధానఘట్టం ప్రారంభమవుతుంది.ఈ కుంభహారతి సమయములోనే అధిక పరిమాణంలో పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించబడుతాయి.ఈ పసుపు, కుంకుమల సమర్పణకే "శాంతి ప్రక్రియ"అని పేరు.ఈ సందర్భముగా కూడా రెండవ విడత సాత్వికబలిగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పిస్తారు.కుంభహారతి సమర్పణ తరువాత భక్తులకు దర్శనానికి అనుమతించడం జరుగుతుంది.

**జంతుబలి నిషేధం :** దేవదాయ చట్టముననుసరించి క్షేత్ర పరిధిలో జంతు,పక్షి బలులు పూర్తిగా నిషేధించబడ్డాయి.జంతు బలుల నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయబడుతోందనీ,
ఈ చట్టం ప్రకారం జంతు బలులు నిర్వహించడమే కాకుండా జంతు బలులకు ప్రత్యక్షంగా కానీ మరియు పరోక్షంగా కానీ సహకరించడం కూడా నేరంగా పరిగణించడం జరుగుతుందనీ ఈవో పెద్దిరాజు పేర్కొన్నారు.జంతు,పక్షి బలి నిషేధాన్ని గురించి భక్తులలో అవగాహన కల్పించేందుకు ఇప్పటికే ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా (మైకుద్వారా) జంతుబలి నిషేధాన్ని గురించి విస్తృత ప్రచారం చేయడం జరుగుతోందన్నారు.

**సిబ్బందికి ప్రత్యేక విధులు :** జంతు,పక్షి బలుల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు దేవస్థాన అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించినట్లు ఈవో తెలిపారు.ఆలయ మాడవీధులు, అంకాళమ్మ ఆలయం,బయలువీరభద్రస్వామి ఆలయం,క్షేత్రపరిధిలోని మహిషాసురమర్దిని అమ్మవారు, సుంకులమ్మ అమ్మవారు, అమ్మవారి విగ్రహాలు నెలకొల్పబడిన ప్రదేశాలు మొదలైనచోట్ల సిబ్బంది ప్రత్యేక విధులను నిర్వహిస్తారన్నారు.స్థానిక రెవిన్యూ, పోలీస్ శాఖల సహకారముతో జంతు,పక్షి బలుల నిషేధానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**కుంభోత్సవం సందర్భంగా కల్యాణోత్సవం నిలుపుదల :** శ్రీశైలంలో అమ్మవారి కుంభోత్సవాన్ని పురస్కరించుకుని ఎప్పటి వలనే కుంభోత్సవం రోజైనా శుక్రవారం శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం,ఏకాంత సేవ నిలుపుదల చేశారు.అదేవిధంగా కుంభోత్సవం రోజున అమ్మవారి ఆలయంలోని అన్ని ఆర్జితసేవలు కూడా నిలుపుదల చేయబడ్డాయి.ఆ రోజు రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు మాత్రమే భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. కాగా కుంభోత్సవం రోజున ఆర్జిత రుద్రహోమం,అదేవిధంగా మధ్యాహ్నం వరకు మాత్రమే శ్రీ స్వామివారి ఆలయంలో సర్వదర్శనం,ఆర్జిత అభిషేకాలు యధావిధిగా జరుపబడతాయి. కుంభోత్సవం సందర్భంగా సాయంత్రం నుండి శ్రీ స్వామివారి ఆలయంలో సర్వదర్శనం, ఆర్జితసేవలను నిలుపుదల చేయడం జరుగుతుంది.కాగా కుంభోత్సవం మరుసటి రోజున అనగా ఏప్రియల్ 27వ తేదీన ఉదయం 7.30 నుండి ఉభయ దేవాలయాలలో దర్శనాలు, ఆర్జిత సేవలు నిర్వహించనున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు.

## ఆలయ ప్రాంగణంలోని వీరభద్ర స్వామికి విశేష పూజలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**
లోక కళ్యాణం కోసం శ్రీశైల ఆలయ ప్రాంగ ణంలోని వీరభద్ర స్వామి వారికి(జ్వాలావీరభద్ర స్వామి) వారికి బుధవారం సాయంత్రం విశేష పూజలను నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జున స్వామివారి ఆలయానికి ఉత్తర భాగంలో మల్లికా గుండానికి పక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలా మకుటంతో పది చేతులతో విశిష్ట రూపంలో దర్శనమి స్తాడు. మహాగణపతి పూజ తదుపరి శ్రీజ్వాల వీరభద్రుడికి విశేష పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.



# నీతికి అవినీతికి మధ్య జరిగే యుద్ధమే డోన్ ఎన్నికలు

(మొదటి పేజి తరువాయి)

ఖాయమని, గత అయిదేళ్లలో అనేక ఇబ్బందులు పడిన కార్యకర్తలకు మంచి రోజులు వచ్చాయని అందరూ ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. డోన్‌లో తనకు సహకరిస్తున్న కెయి సోదరులకు, మన్నె సుబ్బారెడ్డి, భారతీయ జనతా పార్టీ నేత మహరాజ్, జనసేన పార్టీ నేత ఆల మోహనరెడ్డిలతో పాటు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న 15 రోజులు చాలా కీలకమైన ఎన్నికలని అందరూ మరింత ఉత్సాహంగా, పట్టుదలతో పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ శబరి, టిడిపి నేత ధర్మవరం సుబ్బారెడ్డి, కెయి జయన్న తదితరులు పాల్గొన్నారు.

**కోట్ల సుజాతమ్మ నామినేషన్:** తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా డోన్ నియోజకవర్గం నుంచి కోట్ల సుజాతమ్మ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమపై వైసిపి అభ్యర్థి బుగ్గన రాజశేఖరరెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. ఎవరు ఎంత అభివృద్ధి చేశారో డోన్ ప్రజలకు తెలుసునని త్వరలో వారు తీర్పు ఇవ్వబోతున్నారని ఆమె తెలిపారు. తాము కష్టం తెలిసిన వారమని నష్టంచేసే వారంకాదని ఆమెఅన్నారు. తాము ఎవరినీ బెదిరించలేదని, అలా బెదిరించి ఉంటే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈ స్థాయికి వచ్చే వారు కాదని కోట్ల సుజాతమ్మ అన్నారు. లద్దగిరికి రోడ్డు లేదని పదేపదే అంటున్నారని ఎపుడో ఆ వూరికి మంచి రహదారి నిర్మించారని ఇపుడు అది దెబ్బ తినిందని దాన్ని బాగు చేసేదిప్రస్తుతంఅధికారంలో ఉన్న ప్రభుత్వానిదే బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ఒక్క లద్దగిరి రహదారే కాదని రాష్ట్రమంతా రహదారుల దీని స్థితిపై ప్రజలు మండి పడుతున్న విషయం మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. లద్దగిరి రహదారి గురించి ఆవేదన చెందడం మానేసి రాష్ట్ర రహదారుల గురించి ప్రజలకు చెప్పాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కేశవయ్య గౌడు, న్యాయవాదులు జోగా రావు, భాస్కర్ రెడ్డి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ తెదేపా అభ్యర్థిగా నామినేషన్ వేసే ముందు కుటుంబ సభ్యులతో కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి. చిత్రంలో ఆయన సతీమణి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఆయన కుమారుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి వున్నారు







నామినేషన్ సందర్భంగా సర్వ మత ప్రార్థనల్లో కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



నామినేషన్ దాఖలు చేస్తున్న కోట్ల సుజాతమ్మ

# పకడ్బందీగా విధులు నిర్వహించాలి

**ఫ్యాక్షన్ పికెట్‌లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ**
**సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..ప్రశాంత ఎన్నికలే లక్ష్యం..**
**ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి..**





**వెల్దుర్తి మేజర్‌న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్నం దున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూ ల్ జిల్లా ఎస్పీజి.కృష్ణకాంత్ వెల్దుర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాల పికెట్ లు,సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను బుధ వారం పరిశీలించారు. ఇందులో భాగంగా వెల్దుర్తి పోలీసుస్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాల పికెట్‌లు,సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లైనా ఫ్యాక్షన్ కేటగిరి–1 గ్రామామైన చెరుకులపాడు, ఫ్యాక్షన్ కేటగి రి –4 గ్రామామైన మల్లె పల్లె గ్రామాలను సంద ర్శించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. గ్రామాలకు ఏవరైనా కొత్తవ్యక్తులు వస్తే ఎప్పటికప్పుడు సమాచా రాన్ని సేకరించి పోలీసు అధికారులకు తెలియజేయాలి. అప్రమత్త ంగా ఉండాలి. గస్తీ విధులు పటిష్టంగా ఉండాలి. గ్రామంలో ప్రస్తుతమున్న పరిస్థితులను, స్థితిగతులను జిల్లాఎస్పీ ఆరాతీశారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి ఆరా తీశారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఓటు హక్కును స్వేచ్ఛగా,నిర్భయంగా వినియోగించుకునే లా గట్టిచర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నిక లు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి మరియు వెల్దుర్తి సర్కిల్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాజా , ఫ్యాక్షన్ పికెట్‌ల పోలీసులు ఉన్నారు.

# ఎంపీ సహా ఏడు అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తాం



నామినేషన్ వేసేందుకు వెళుతున్న బీ వై రామయ్య ,యాదవ్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు లోక్‌సభతో పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో విజయఢంకా మోగిస్తామని వైయస్ఆర్ సిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై. రామయ్య, రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆర్ఓ కార్యాల యంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకన్నా ముందు బి.వై. రామయ్య కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బి.వై. రామయ్య, రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు సాగిన జనరంజక పాలనలో సంక్షేమం, అభివృద్ధికి సిఎం వైయస్ జగన్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఫలితంగా పేదరిక ఆర్థికాభివృద్ధి చెందరన్నారు. ఈ అద్భుత పాలననే తమ ప్రచార అస్త్రాలు అని పేర్కొన్నారు. జగన్ మాట ఇచ్చాడంటే తప్పడని ప్రజలకు దృఢమైన విశ్వాసం ఉందని, అందుకే వైయస్ఆర్ సిపి మ్యానిఫెస్టో కోసం పేదవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షురాలు సిట్ర సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, ఫలితంగా వారంతా రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నారని కొనియాడారు. బడుగు బలహిన వర్గాల ప్రజలు ముఖ్యమంత్రికి ఇప్పుడు తోడుగా నిలబడతారన్నారు. కర్నూలు జిల్లాను మరోసారి వైయస్ఆర్ సిపి క్లీన్ స్వీప్ చేస్తుందని, అందులో ఏమాత్రం సందేహం లేదని ధీమా వ్యక్తంచేశారు.

# పేదలకు, పెత్తందార్లకు జరుగుతున్న యుద్ధంలో పేదలే గెలవాలి

- **ప్రజల కలలను నెరవేర్చడమే మా ధ్యేయం**
- **ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి**
- **వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆర్సీసీ కమిటీ నాయకులు, కార్యకర్తలు**



ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్న దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధంలో పేద ప్రజలే గెలవాలి అని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే సాయి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ సమక్షంలో..ఆర్సీసీ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే కండువాలను వేసి, పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న నేతృత్వంలో సంక్షేమ, అభివృద్ధి పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయాలు,పేద ప్రజల కలలను నెరవేర్చేవిధంగా పనిచేస్తామని చెప్పారు. ఇన్నాళ్లు ఆదోని అభివృద్ధి కోసమే తాము కష్టపడ్డామన్నారు. రానున్న రోజుల్లో అదే ఉత్సాహంతో తనతో పాటు వాల్మీకి బిడ్డ ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌లు నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అండగా నిలబడతామని వెల్లడించారు. పార్టీలో చేరిన వారందరూ కలిసికట్టుగా సైనికుల్లా కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. రేపు జరగబోయే ఎన్నికల ప్రచారంలో వైసీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైకు లారీ ఢీ ఒకరు మృతి..మరొకరికి తీవ్ర రక్త గాయాలు



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ డోన్ రైల్వే గేటు సమీపంలోని 44వ జాతీయ రహదారిపై బుధవారం బైకు లారీ ఢీకొని వెల్దుర్తి పట్టణానికి చెందిన బెస్ట నరేష్ కుమార్ మృతి చెందగా బోయ రామాంజనేయులు కు తీవ్ర రక్త గాయాలైనట్లు సమాచారం. హైవే అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రులను కర్నూల్ మై క్యూర్ వైద్యశాలకు తరలించగా అక్కడికి క్షతగాత్రులను పరిశీలిం చగా ఒకరు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే బెస్త నరేష్ కుమార్ ఈయన గత 15 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిని కొనసాగిస్తూ, వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించే వాడు ఇతనికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

**షార్ట్ సర్క్యూట్‌తో**

## మూడు షాపుల్లో దగ్ధం

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పాత బస్టాండ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మూడు షాపులు దగ్ధమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చికెన్ షాప్ లక్ష్మన్న, మంగలి లాలు మంగలి సంజీవులకు చెందిన రెండు బార్బర్ షాప్ అగ్నికి ఆహుతి అయ్యాయి. దాదాపు 15 లక్షల పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

# మత రాజకీయాలకు స్వస్తి పలకాలి

**కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**
**వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన బుధవారపేట యువకులు**



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** మత రాజకీయాలు పక్కనపెట్టి కర్నూలు అభివృద్ధి కోసం అందరూ ఏకం అవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారపేటలోని అమీన్ బాషా దర్గా ప్రాంతానికి చెందిన వాజిద్, బాషా, ఇమ్రాన్, తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము 40 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. కర్నూలు ప్రజల కష్టాలు తీర్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తాను రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. ప్రత్యర్థి పార్టీల నాయకులు ఎలాంటి విజన్ లేకుండా కేవలం కులం పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఉచిత ఇసుక విధానం అమలవుతుందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రామాంజనేయులు, నరసింహులు, క్రాంతి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న రమేష్ యాదవ్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రమేష్ యాదవ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రమేష్ యాదవ్ పట్టణంలో ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపానికి చేరుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, సిపిఎం నాయకులు లింగన్నలతో కలిసి ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకు ఆయన రెండవ సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం రమేష్ యాదవ్ మాట్లాడుతూ... ఆదోని ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను విజయం సాధిస్తే.. అభివృద్ధి అంటే ఏంటో ఆదోని ప్రజలకు చేసి చూపిస్తానని ప్రజలకు రమేష్ యాదవ్ హామీ ఇచ్చారు.

# బీటలు వారిన కొండమీదిపల్లెలు

– కదిలిన కంచు కోటల పీఠాలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** బనగానపల్లె తెలుగుదేశం కార్యాలయంలో చేరికల కార్యక్రమంలో అవుకు మండలంలోని కొండమీద పల్లెల్లో ఒక్కటైనా కొండమనాయునిపల్లె బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా టీడీపీలో చేరడం జరిగింది. టీడీపీ నాయకులు నాగిరెడ్డి, శివ రెడ్డి ఆధ్వర్యంలో రవి నాయక్, కోనేటి పెద్దన్న, నొస్సం మోహన్, నొస్సం రామకృష్ణ, హనుమాన్ నాయక్, లింగమయ్య వైసీపీ కీలక నేతలు బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 20 రోజులు సమిష్టిగా పనిచేసి ఈ సైకో పాలనకు అంతం పలికి బనగానపల్లె గడ్డపై పసుపు జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , బీసీ అభిమానులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం | 25 ఏప్రిల్ 2024

## శిరువెళ్ళ మండలంలో భూమా అఖిలప్రియ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**శిరువెళ్ల,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా టిడిపి అభ్యర్థి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బుధవారంశిరువెళ్ళమండలంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని బోయ లకుంట్ల, చెన్నూర్‌లోఆమెరోడ్‌షో నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమం కావాలంటే తెదేపాకు పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. వైకాపాలనలో అంత అరాచకం అవినీతి జరిగిందని ఆమె విమర్శించారు. మన కుటుంబాలు మన రాష్ట్రం బాగుండాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలోశిరువెళ్ల మండల తెదేపా నాయకులు కాటం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శోభానాగిరెడ్డికి ఘన నివాళి



శోభా ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దివంగత నేత భూమశోభా నాగిరెడ్డి వర్ధంతి సందర్భంగా మాజీమంత్రి భూమా అఖిలప్రియ, సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి,భర్తభార్గవ్ రామ్‌లు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ శివారులో ఉన్న శోభాఘాట్ వద్ద పూలమాలవేసినివాళులర్పించారు .ఈసందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు స్వర్గీయ భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి ల ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. నంద్యాల అమ్మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి శోభాఘాటు వద్ద శోభా నాగిరెడ్డికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బివి రామిరెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## శోభానాగిరెడ్డి సేవలు చిరస్మరణీయం



నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని టిడిపి నాయకులు తెలిపారు.బుధవారం చాగలమర్రి పట్టణంలోని మహబూబ్ థియేటర్ ఆవరణంలో దివంగత ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి వర్ధంతి వేడుకలు జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా బిసి సెల్ ఫోక్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్, టిఎన్టీయూసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి హుసేన్‌వళి,,కొలిమి షరీఫ్,జెట్టి నాగరాజు, హనీఫ్,మౌళాలి, ఖలీల్,మాబులాల్,అమీర్,మదార్‌వళి,ముల్లాశ్యాబుల్,టైలర్‌మదార్‌సా,ఖాధర్,ముల్లాఅజీం, ఆవులప్రతాప్,కరిముల్లా,సుబ్బారావు,రమేష్,నాగూర్,గఫార్,బాలక్రిష్ణా,జెట్టి ప్రసాద్, ఫారుఖ్,భాస్కర్‌రెడ్డి,దాదాపీర్, నరసింహ,వెంకటయ్య,ఇర్షాద్,వళి, సున్నీ,మహబూబ్‌భాష, అజీం,తదితరులు పాల్గొన్నారు.

## సరదా..సరదాగా ఈత

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో పిల్లలు, మహిళలు ఉదయం 10 గంటలు దాటితే భయటకు రాలేని పరిస్థితి. ప్రస్తుతం పిల్లలకు పాఠశాలలరే వేసవి సెలవులు ప్రకటించడంతో ఇక మధ్యాహ్నం పిల్లలు నీటి కుంటలను, పంటపొలాల దగ్గర నిర్మించుకున్న ట్యాంక్లను ఆశ్రయిస్తున్నారు. చల్లని నీటిలో మధ్యాహ్నం సరదా సరదాగా ఈత కొడుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చల్లని నీటిలో ఈత వల్ల కొంత ఉష్ణతాపం తుగ్గుతుందని పిల్లలు తెలుపుతున్నారు.



## మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే జగనన్న సీఎం కావాలి

**పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే శ్రీదేవమ్మను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి..**

**వైకాపా యువ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి..**



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రిగా శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డినే గెలిపించుకోవాలన్నారు. పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కంగాటి శ్రీదేవి మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల పరిధిలోని ఎల్ నగరం గ్రామంలో బుధవారం గడపగడపకు పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే తనయుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డి, సచివాలయాల, గృహ సారధుల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డితో కలసిఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాళ్లు అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు2ఓట్లు (ఎంపీ, ఎమ్మెల్యే) వేయాలని ఆ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అక్కాచెల్లె మ్మలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి అక్కున చేర్చుకున్నారు. గ్రామంలో పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు.ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఒక ఓటు, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు ఒక ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. టీడీపీ కూటమి నాయకులు కల్లబొల్లి మాటలతో, మోసపూరిత హామీలతో వస్తే మోసపోవద్దన్నారు.వాలంటీర్లు పింఛన్లు,ఇతర సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే తెచ్చిఇస్తుంటే ఓర్వలేక కుట్రలు పన్ని అడ్డుకుంటున్న చంద్రబాబును, టీడీపీ కూటమి నాయకులను చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు శ్రీరామ్‌రెడ్డి, వెల్దుర్తి మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కర్నూల్ వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఇంతియాజ్

(మొదటిపేజి తరువాయి..)



నామినేషన్ వేసేందుకు ర్యాలీ గా వెలుతున్న నేతలు

విజయ మనోహరి, వైసీపీ నాయకులుతో కలిసి ప్రచార రథం పైకి నగరంలో ర్యాలీ నిర్వహించారు. వైసీపీ కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులతో కలిసి జమ్మి చెట్టు ప్రాంతం నుంచి ర్యాలీ ముందుకు సాగింది. పాతబస్తీలో వన్ టౌన్, పూల బజార్, చౌక్, నెహ్రూ రోడ్డు, పాత కంట్రోల్ రూమ్, వైయస్సార్ సర్కిల్ మీదుగా మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. దాదాపు నాలుగు గంటలకు పైగా కొనసాగిన ర్యాలీలో వీధుల్లో



నామినేషన్ వేసేందుకు వెళ్లుతున్న నాయకులతో ప్రజలు

కి వచ్చిన ప్రజలు మహిళలు చేతులు ఊపుతూ ఏ ఎండి ఇంతియాజ్‌కు స్వాగతం పలికారు. మండుటెండలను సైతం లెక్కచేయక మహిళలు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. వన్ టౌన్, పాత కంట్రోల్ రూమ్ మహావీర్ చౌక్ వద్ద క్రేన్లతో గజ మాలలు వేసి కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం చేరుకున్న తర్వాత వైసిపి అభ్యర్థి ఏ ఎండి ఇంతియాజ్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎండి ఇంతియాజ్ సోదరులు వైసీపీ నాయకులు ఎండి అస్లాం, కేఎం అన్వర్ భాష, మునవర్ భాష, ఇర్ఫాన్, వైసిపి కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి**

**మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ**

**నిరుద్యోగులను మోసం చేసిన జగన్..ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బీవీ**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ, కూటమి నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని,సంక్షేమఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి పనిచేస్తుందని ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బీవీ. జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఆయన నివాసంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠతోకలిసిఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అని మండిపడ్డారు. రాష్ట్రంలో 50,892 ఖాళీలుంటే, 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అని పేర్కొన్నారు. డీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువత జగన్ మాటలకు మోసపోకుండా జాగ్రత్త పడాలన్నారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లు జగన్ చేసింది శూన్యం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించిందని, కానీ జగన్ రెడ్డి కేవలం 6,100 ఇచ్చిచేతులు దులుపుకుంటున్నారన్నారు.ఎన్నికలహామీల్లో భాగంగా చేసినఏటా మెగా డీఎస్సీ..జాబ్ క్యాలెండర్.. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలభర్తీ ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి చేతగానితనంతో రాష్ట్ర వ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి బీవీని గెలిపించాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి కడిమెట్లలో బీవీ ప్రచారం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో తొలిసారి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆ గ్రామ టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి, మారెమ్మ దేవాలయాల్లో వారు ప్రత్యేక పూజలు చేశారు. గత 40 ఏళ్లు చరిత్రలో మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి ఆ గ్రామంలో అడుగు పెట్టింది లేదు. బుధవారం బీవీ. మోహన్ రెడ్డి తనయుడు టీడీపీ అభ్యర్థి బీవీ ఆ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీవీకి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విరుపాక్షి రెడ్డి, చెన్నారెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.



కడిమెట్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి బీవీ

# ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తా

**సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం**
**భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలి**
**చేనేతల కష్టాలను తీరుస్తా.. తాగునీటి సమస్యను పరిష్కరిస్తా**
**టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ**



25వ వార్డులో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధిస్తానని ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ. జయనాగేశ్వరరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పట్టణంలోని స్థానిక 25వ వార్డులో ఆవార్డు ఇంచార్జి ఉప్పరరవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణానికి తాగునీటి అవసరాల కోసం గతంలో జీడీపీ ద్వారా 144 కోట్లతో స్కీమ్ ను తీసుకొస్తే ఇంచు కూడా ముందుకు సాగాలేదన్నారు. టిడిపి హయాంలో



చేనేత మగ్గం నేస్తున్న టీడీపీ అభ్యర్థి బీవీ

జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు.ప్రతి ఇంటికి వెళ్తూ వారిసమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని తెలిపారు. టీడీపీ వస్తానే చేనేతల కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు టెక్స్ టైల్ పార్క్ కోసం స్థలాన్ని కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. దీని ద్వారా చేనేత కార్మికులకు చేతినిండా పని దొరుకుతుందన్నారు. నేను మీలో ఒకడిని.. ఆశీర్వదించాలని ప్రజలకు కోరారు. అందరి సహకారం, సమన్వయంతో పనిచేసి ఎమ్మిగనూరు గడ్డపై టీడీపీ జెండాను ఎగరేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన కేశవరెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**



విద్యార్థులను అభినందిస్తున్న కేశవరెడ్డి

పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.కేశవరెడ్డి అభినందించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలోని ఐఐటీ, మెడిసిన్ ఫౌండేషన్ ద్వార వేలాదిమంది విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంతోపాటు కోకరికులం యాక్టివిటీస్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. 1 నుంచి 11 స్టేట్ అత్యుత్తమ ర్యాంకులు ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీవీ.జయనాగేశ్వర రెడ్డిని ఆశీర్వదించండి..

**టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం**



బీవీ గెలుపుకు ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని పట్టణ టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక 16వ వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని విధాల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే 50 ఏళ్లకే 4 వేల పెన్షన్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాలు షరతులు లేకుండా అందిస్తామని తెలిపారు.ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని తండ్రి బాటలోనే బీవీ జయనాగేశ్వరరెడ్డి కూడా అభివృద్ధి చేశారని,మరోసారి బీవీని సైకిల్ గుర్తుకు ఓటు వేసిఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుందర్ రాజు, రంగస్వామి గౌడ్, నరసింహ ధామ, కామర్తి మహేష్, శిల్పి భాస్కర్, కటారి రాజేంద్ర, మహబూబ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సుంకులా పరమేశ్వరి దేవి ఆలయ ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన



నూతన ధ్వజస్తంబాల తో ఆలయ కమిటీ సభ్యులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణంలో సుంకులమ్మ వీధిలో వంద సంవత్సరాల ముందు నుండి ఉన్నశ్రీ సుంకులా పరమేశ్వరి దేవి గుడి లో భాగంగా ఉన్న శివాలయం, రామాలయం సంబంధించిన నూతన ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన పూజలు, హెూమాలు బుధవారంతో పూర్తయ్యాయి.సోమవారం నుండి మూడు రోజులపాటుప్రవీణ్ స్వామి,వేణుగోపాలస్వామి, శివ శర్మ బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ,పుణ్యాహవచనం,కలశ స్థాపన,శివునికి అభిషేకం,గణపతి హెూమం,లక్ష్మీ గణపతి హెూమం,వాస్తు హెూమం,రక్ష యజ్ఞ హెూమం,నవగ్రహా హెూమం నిర్వహించారు.నూతన ధ్వజ స్తంభాలకు జలాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాదివాసం తదితర పూజలు, అభిషేకాలు నిర్వహించి బుధవారం యంత్ర ప్రతిష్ట చేసి నూతన ధ్వజ స్తంభాలను నిలబెట్టడం జరిగింది. తదుపరి భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవి కృష్ణ మాట్లాడుతూ నూతన ధ్వజ స్తంభాలను సిరిగిరి రామకృష్ణ రెండు లక్షల రూపాయల విరాళంతో ఏర్పాటు చేశారని,ఇదే సందర్భంలో దేవాలయం పైన ముందు భాగంలో అమ్మ వారి విగ్రహం, శివపార్వతుల విగ్రహం, సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత విగ్రహాలు రెండు లక్షల 30 వేల రూపాయల వ్యయంతో కామిని బాలకృష్ణ, కామిని సుబ్బరాయుడు కలసి ఏర్పాటు చేశారని అన్నారు.ఆలయ కమిటీ తరపున 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన పూజా



పూర్ణాహుతిలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

మండప భవనం నిర్మించడం జరిగిందని తెలిపారు.బుధవారం పూర్ణాహుతి , ధ్వజ స్తంభ యంత్ర ప్రతిష్ట కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవి కృష్ణ, గౌరవ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చిమ్మా నాగన్న, ఉపాధ్యక్షులు ఎచ్చెర్ల నరసింహారావు, సిరిగిరి రామకృష్ణ, కమిటీ సభ్యులు బైగ్గారి ప్రసాద్, బైగ్గారి మురళి, కామిని బాలకృష్ణ, కామిని సుబ్బరాయుడు, దేవరశెట్టి కిరణ్ కుమార్, వందలాది భక్తులు పాల్గొన్నారు.

## అగ్రహారంలో అంగరంగ

# వైభవంగా దుర్గమ్మదేవర

**-ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే బీవీ**
**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని బీ అగ్రహారం గ్రామంలో దుర్గమాత దేవర కార్యక్రమంను భక్తులు, గ్రామపెద్దలు భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమం బుధవా రం అంగరంగ వైదవంగా కన్నుల పండుగగా జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అగ్రహారం గ్రామస్థులే కాక కర్నూలు, బళ్లారి, మహబుబ్నగర్, ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హజరయ్యారు.మాజీ ఎమ్మెల్యే బీవీజయ నాగేశ్వరెడ్డి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సఖంగా ఉండాలని కోరారు. అలాగే వైసీపీ నాయకులు కూడా ప్రత్యేక పూజలు చేశారు. పలు రాజకీయ పార్టీల నాయకులు హజరై పూజలు చేశారు.

**గొంతెండిన అగ్రహారం:**

గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామానికి తాగునీరు అందించే బోర్లకు నీరు అందక పోవడంతో గ్రామానికి నీటి సరఫరా సక్రమంగా జరగలే దు గ్రామంలో 5000 మ ది జనాభా ఉన్నారు. దీనికి తోడు గ్రామానికి వచ్చిన భక్తులు, బంధువులు నీటి సమస్యతో ఇబ్బందులు పడ్డారు. దీంతో పలు రాజకీయ పార్టీల నాయకు లు ట్యాంకర్లతో నీటిని తరలించినప్పటికి నీటి సమస్య తీరలేదని గ్రామస్థులు తెలిపారు.



# ఘనంగా స్వాతి వేడుకలు

**హాజరైన అశేష జనవాహిని**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్య క్షేత్రమైన అహెూబిలంలో నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా బుధవారం విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మూర్తులు శ్రీదేవి, భూదేవి, ప్రహ్లాద వరదస్వాములను కొలువుంచి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అలాగే క్షేత్రంలోని నవనారసింహ ఆలయాల్లో ప్రత్యేక అభిషేక అర్చనలు జరిపారు. భక్తులు నల్లమల అటవీ ప్రాంతంలోని నవ నరసింహ స్వాములను దర్శించుకొని దిగువ అహెూబిలంలో నిర్వహించిన స్వాతి వేడుకల్లో పాల్గొన్నారు. స్వాతిని పురస్కరించుకొని దాతలు క్షేత్రంలోని పలు ప్రాంతాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. దిగువ అహెూబిలంలో రంగ మంటపంలో సుదర్శన హెూమం కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యక్షంగా హెూమాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. భక్తుల గోవిందా నామ స్మరణల నడుమ కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన అర్చకులు కేపీ వేణుగోపాల్, అర్చకులు నిర్వహించారు. ఆళ్లగడ్డ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని ప్రాంతాల నుంచి తెలంగాణ, కర్ణాటక, తమిళ నాడుకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



# శ్రీశైలం గడ్డపై టిడిపి గెలుపు ఖాయం : బుడ్డా

– బుడ్డా ఆధ్వర్యంలో టిడిపిలోకి కొనసాగుతున్న చేరికలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వైసిపి అరాచక పాలనతో విసుగు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిని పాలనను కోరుకుంటు వరదలా పార్టీలో చేరుతున్నారని, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, ప్రజలను ఎంత మభ్యపెట్టినా శ్రీశైలం గడ్డపై తెలుగుదేశం పార్టీ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని, టిడిపి గెలవడం ఖాయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్‌కోఆప్షన్ మెంబర్ మోమిన్ ఫాతిమా, మాజి వార్డు సభ్యులు జాకీర్ హుసేన్, సీనియర్ నాయకులు మోమిన్ షాకీర్ హుసేన్‌లతో పాటు 40 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరగా బుడ్డా పార్టీ కండువాలతోసాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిషత్‌ను ఛిద్రం చేసిందని అన్నారు. అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలను ముప్పు తిప్పలు పెట్టిన బటన్ జగన్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు చైతన్యవంతులై సిద్ధంగా ఉన్నారని అన్నారు. సైకోలా ప్రవర్తిస్తు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన పిచ్చి తుగ్లక్ జగన్‌ను ఓడించడం ధ్యేయంగా ప్రజలు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జరగాలంటే చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సైకోను సాగనంపి సైకిల్‌ను స్వాగతిస్తేనే రాష్ట్ర భవిషత్ బాగుటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



బుడ్డా ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

## కర్నూలు స్వతంత్ర అభ్యర్థిగా న్యాయవాది రవికుమార్



**కల్లూరు మేజర్ న్యూస్ :** కర్నూల్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం నాడు న్యాయవాది వి రవికుమార్ నామినేషన్ వేశారు.కర్నూల్ మున్సిపల్ లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి భార్గవ్ తేజ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రభాకర్, రాజేష్ పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు 8 మందిపై కేసు నమోదు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలోని దుర్వేసి పంచాయతీ శివారులో పేకాట ఆడుతున్న 8 మందిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి నలభైఒక్క వేల రూపాయల నగదు, 8 మోటార్ సైకిళ్లు పంచనామా ద్వారా స్వాధీనం చేసుకొని జూదగాళ్ళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బీటి.వెంకటసుబ్బయ్య తెలిపారు.



ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థకు

## రూ.20 వేలు విరాళం

**బేతంచర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలోని ఆ నలుగురు స్వచ్ఛంద సేవ సంస్థకు బృందావన భారత్ గ్యాస్ ఏజెన్సీస్ యజమాని బుగ్గన రమణారెడ్డి ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందచేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు వస్సూరు భాష బుధవారం తెలిపారు. సంస్థ చేయు కార్యక్రమాలను చూసి, వారిని అభినందిస్తూ సంస్థకు ప్రోత్సాహకరంగా, తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం చేసినట్లు బుగ్గన రమణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, అల్తాఫ్, రాఘవేంద్ర, మభాష తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా విడుదల

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అఖిల భాత కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు మల్లికార్జునఖార్గే ఆదేశాల మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా విడుదల చేశారు. ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల బుధవారం ఈ జాబితా విడుదల చేశారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు తెలిపారు.. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి షేక్‌జిలానీబాషా, ఎమ్మిగనూరు అభ్యర్థిగా కాశీంవలి, మంత్రాలయం అభ్యర్థిగా మురళీక్రిష్ణరాజు పేర్లను ఖరారు చేసినట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ కుటుంబాలు



కాంగ్రెస్‌లో చేరుతున్న టీడీపీ కుటుంబాలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్కీటూ రాంపుల్లయ్యయాదవ్ సమక్షంలో బుధవారం నగరంలోని 3వవార్డు బండిమెట్టలోని ఇలియాజ్, దావూద్, జమీల్‌ఫిరోజ్, హాలి ఆధ్వర్యంలో 35టీడీపీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా లక్కీటు రాంపుల్లయ్యయాదవ్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.

స్క్రూటినీ ప్రక్రియకు

## రాజకీయ పార్టీ ప్రతినిధులు హాజరు కావాలి : జేసీ



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఏప్రిల్ 26వతేదీన జరిగే నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియకు రాజకీయ పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలని పాణ్యం రిటర్నింగ్ అధికారి, జేసీ నారపురెడ్డి మౌర్య రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. బుధవారం జేసీ తన ఛాంబర్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 26న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు స్వీకరించిన నామినేషన్ల స్క్రూటినీ చేయడం జరుగుతుందన్నారు. అప్పుడు అభ్యర్థి కాని, అభ్యర్థిని ప్రతిపాదించిన వ్యక్తి అందుబాటులో ఉండాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి పాణ్యం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 159దరఖాస్తులు వచ్చాయని, అదే విధంగా పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సుమారు 4,600 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో సీపీఐ, వైసీపీ, టీడీపీ, బీఎస్పీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేఈ శ్యామ్‌కుమార్ నామినేషన్‌కు

# భారీగా తరలివెళ్లిన టీడీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కేఈ శ్యామ్‌కుమార్ బుధవార పత్తికొండ ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులలో వేలాదిమంది కార్యకర్తలు తరలివెళ్లారు. టీడీపీ మహిళా అధ్యక్షురాలు రాతన ఈరమ్మ ఆధ్వర్యంలో మహిళలు భారీగా తరలివెళ్లారు. అలాగే మండలం నుంచి టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటపతి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, రాంపల్లి తిరుపాల్‌నాయుడు, టీడీపీ నాయకులు పగిడిరాయి ఈశ్వర్‌రెడ్డి, చెన్నంపల్లి మాబాష, సోమశేఖర్‌గౌడ్, గిరిగెట్ల మల్లికార్జున, శ్రీనివాసగౌడ్, సర్పంచ్ రాముల విజయ్ పాల్గొన్నారు.



నామినేషన్‌కు తరలివెళ్తున్న మహిళలు

# వైసీపీ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలంలో వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం కర్నూలు మండలంలోని దిన్నెదేవరపాడు గ్రామ పంచాయతీలోని అంబేద్కర్‌నగర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్యలను గెలిపించాలని కోరుతూ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా బాగా ఆలోచించి ప్రజలకు మంచి చేసిన జగన్ పంపాఇంచిన అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నేహేమియా, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ శేషిరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి ఎదురూరు వెంకటేశ్వర్లు, ఎల్లమ్మదేవాలయం చైర్మన్



వెంకటేశ్వర్‌రెడ్డి, రేమత సంపత్, విష్ణువర్ధన్‌రెడ్డి, దామోదర్‌నాయుడు, మౌలాలి, ఎంపీటీసీలు రామనాథ్‌రెడ్డి, మద్దిలేటి, నందపల్లి ఎంపీటీసీ శేఖర్, తులాషాపురం మహానందిరెడ్డి, ఇ.తాండ్రపాడు, భాస్కర్, వినోద్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# వైసీపీకి భారీ షాక్

- తెదేపాను ఎదుర్కోలేక విమర్శలు
- టీడీపీ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి
- నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనలేక విమర్శలు చేయడాన్ని వైసీపీ నాయకులు పనిగా పెట్టుకున్నారని నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 3వవార్డు మైనార్టీ లీడర్ షేక్ అక్రమ్ ఆధ్వర్యంలో షేక్ అస్లాం బాష దాదాపు 200 కుటుంబాలకు పైగా టీడీపీలో చేరారు. రసూల్ భాయ్, షాలు, అబ్దుల్లా, జాకీర్, ఆలిమ్, మక్బూల్, ఖలీల్ దాదా, ఆరిఫ్, అఫ్జల్, రమణ, నాగరాజు, అరుణ, వనిత, భాను, కరీమున్‌లు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ఎండి ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు యన్ఎండి ఖలీల్ సమక్షంలో టీడీపీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, కల్లబొల్లి మాటలు చెప్పి ఉపాధి అవకాశాలు కాదు కదా ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి తరిమి కొట్టిందన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఎంతో మంది ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు 20లక్షల ఉపాధి అవకాశాలు, నెలకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని యువతకు భరోసా కల్పించారు. యువత ముందుకు వచ్చి 2024 మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. అలాగే నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికు ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 3వవార్డు ఇంచార్జి ఇక్బాల్, నంద్యాల టీడీపీ పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి చేశారనే నమ్మితేనే...

# వైసిపికి ఓటేయండి : శిల్పా

గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం శిల్పా ప్రచారం - బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఒక్కచాన్స్ ఇస్తే సంక్షేమాభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానిమని చెప్పి, శీర్వాదించిన రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించారని, వైసిపి పాలన లో అభివృద్ధి జరిగిందని నమ్మితేనే మరోసారి వైసిపికి ఓటు వేసి గెలిపించాలని శ్రీశైలం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో సర్పంచ్ నారాయణ రెడ్డి, శ్రీపతిరావుపేటలో సర్పంచ్ వాణి,వైసిపి నాయకులు పుల్లారెడ్డి, పెద్దనంతాపురంలో వైసిపి నాయకులు లక్ష్మిరెడ్డి, సిద్ధపల్లెలో సర్పంచ్ యల్లారెడ్డి, ముష్టపల్లిలో వైసిపి నాయకులు రవినాయక్, బాపనంతాపురంలో వైసిపి నాయకులు రాజేష్, నల్లకాల్వలో ఎంపిటిసి శాంతమ్మ, వైసిపి నాయకులు రవి, కరివేనలో వైసిపి నాయకుల సురేష్, జయరాజ్, నాగశేషులు ఆధ్వర్యంలో శిల్పా ప్రచారం కొనసాగించారు. ప్రతి గ్రామంలో ప్రజలు శిల్పాకు స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. భారీగా ప్రజలు ప్రచారానికి తరలిరావడంతో అయా గ్రామాల్లో పండుగవాతావరనం నెలకొనింది. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ మీ భవిషత్, మీ బిడ్డల భవిషత్ బాగుండాలంటే సంక్షేమ పథకాలతో బంగారు భవిషత్‌ను అందిస్తున్న వైసిపిని మళ్లి గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలు కావాలన్నా, అవ్వతాతలకు పించన్ అందాలన్నా, మీ చిన్నారులకు అమ్మ ఒడి రావాలన్నా వైసిని గెలిపించాలన్నారు. రూ. 25 లక్షల వైద్య సదుపాయం కల్పిస్తున్న వైసిపికి ఓటు వే సి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పాకు ఘనస్వాగతం పలుకుతున్న ముష్టపల్లి వైసిపి నాయకులు రవినాయక్



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా

## నేడు సీజ్ అయిన వాహనాలు వేలం పాట

**కోడుమూరు మేజర్ న్యూస్:** కోడుమూరు ఎస్.ఇ.బి స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలను అనంతపురం డిప్యూటీ కమీషనర్ విజయ్ శేఖర్ గారి ఆదేశాల మేరకు నేడు గురువారం ఉదయం 10.00 గంటలకు బహిరంగ వేలంపాట వేస్తున్నట్టు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్ ఒక ప్రకటనలో తెలియచేశారు. సీజ్ చేసిన వాహనాల వేలంపాటలో పాల్గొనే వారు వారియొక్క ఏదైనా గుర్తింపు కార్డుతో హాజరు అయి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంపాట మొదలయ్యే సమయం కంటే ముందుగా ధారవతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ సొమ్ముతో వేలంపాట పాడవలెను అన్నారు. వేలంలో పాడిన పాట మీద ప్రభుత్వ నిబంధనల మేరకు జీ.ఎస్.టి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలు అన్ని పాటించాల్సి ఉంటుందని సి.ఐ రామాంజనేయులు పేర్కొన్నారు.

పరిపాలనలో మూడు అంచల వ్యవస్థ

## పంచాయతీ రాజ్ వ్యవస్థ

ఎంపీడీవో మల్లేశ్వరి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పరిపాలనలో మూడంచెల వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంపీడీవో మల్లేశ్వరి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మల్లేశ్వర అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణలో 1970లో ఏప్రిల్ 23న పంచాయతీ వ్యవస్థలో మార్పులు చేశారని ఏప్రిల్ 24 న అమల్లోకి రావడంతో పంచాయతీరాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నామని మొట్టమొదటి పంచాయతీరాజ్ యూనియన్ మినిస్టర్ ఎస్.కెదే అని తెలియజేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ మూలమైనదని సర్వీస్ లో ఉన్న ప్రతి ఒక్కరు ప్రజలకు మెరుగ్గా సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సుబ్బరాయుడు ఏవో వెంకట రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ బాబు, హౌసింగ్ ఏఈ రామయ్య, జూనియర్ అసిస్టెంట్ అసిఫ్ బేగ్ టైపిస్ట్ శ్రీధర్ కానిస్టేబుల్ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నేతన్నల కష్టాలు తీర్చింది వైయస్ జగన్

## కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి




**కోడుమూరు మెజర్న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నేతన్నలను చంద్రబాబు నాయుడు పట్టించుకోలేదని వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాతనే నేతన్నల కష్టాలు తీరాయని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ కూడా చైర్మన్ రెడ్డి జెడ్పిటిసి రఘునాథ్ రెడ్డిలు అన్నారు. పట్టణంలో బుధవారం చేనేత కుర్ని బాంధవ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి జడ్పిటిసి రఘునాథ్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతలకు ఆసరా పథకం కింద ప్రతి సంవత్సరం లబ్ధిదారునికి 24 వేల రూపాయలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రల సందర్భంగా నేత కార్మికుల కష్టాలు తెలుసుకున్నారని ఆరోజు చేనేత కార్మికులకు ఇచ్చిన మాట ను వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన వెంటనే తీర్చారని వారు తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు మాటలతోనే పబ్బాల గడిపాడని, నేత కార్మికులను ఆదుకున్న పాపాన పోలేదని వారు విమర్శించారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించి ఓటు అడిగే హక్కు, ధైర్యం ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉందని మిగతా ఏ పార్టీలకు లేవని అన్నారు. సంక్షేమ ఫలాలు అంది ఉంటేనే ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయండి అని వైయస్ జగన్మోహన్ రెడ్డిని దీవించండి అని వారు సందర్భంగా తెలిపారు. అనంతరం వైయస్ జగన్ చేపట్టిన పథకాలు నచ్చిన కుర్ని,సాలె కుటుంబాలకు చెందిన 50 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ కోట్ల సువర్ధన్ రెడ్డి ఆదిమూలం సతీష్ లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి వైఎస్ఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ నాయుడు, హర్ష యూత్ నాయకులు ప్రవీణ్, కళ్యాణ్ మల్లారెడ్డి, జీతూరి ప్రసాద్, కళ్యాణ్, రవి, శ్రీనివాసులు ఆచారి, జగదీష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డలో అగ్రి హబ్ ఏర్పాటు చేస్తాం

- యువతకు ఉపాధి, రైతులకు మూడు కార్ల సాగు పంట నీరు...
- ప్రశాంతంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది...

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ప్రజలు మరొకసారి అవకాశం ఇస్తే ఆళ్లగడ్డలో అగ్రి హబ్ ఏర్పాటు చేస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని రైతులు మూడు కార్ల పంటను సాగు చేసుకునేలా తెలుగుగంగ ప్రధాన కాలువ కింద డిస్ట్రిబ్యూటరీ కెనాల్ లను ఆధునికరించడం జరుగుతుందని శాసనసభ్యులు గంగుల నాని ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మంచే జరిగిందని ప్రజలందరూ ఆనందంగా ఉన్నారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందకు వందశాతం పూర్తి చేశామన్నారు. ఆళ్లగడ్డ లో 50 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. ఒక ప్రాంతం అభివృద్ధి కావాలంటే ప్రశాంతత ఉండాలన్నారు. అలాంటి ప్రశాంత వాతావరణం ఈ ఐదు సంవత్సరాల కాలంలో తాము కల్పించామన్నారు. కిడ్నాప్ లు, దొంగ డాక్యుమెంట్లు సృష్టించడం లాంటి వారు వస్తే ఆళ్లగడ్డ ఎప్పుడు అభివృద్ధి అవుతుందని ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. మా తాత గంగుల తిమ్మారెడ్డి, మా పెద్దనాన్న గంగుల ప్రతాపరెడ్డి, మా నాన్న గంగుల ప్రభాకర్ రెడ్డి, నాతో సహా మా కుటుంబం ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం పాటుపడ్డామని సొంత లాభం కోసం ఎప్పుడు ఆసక్తి చూపలేదన్నారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఇది ఒక ట్రైలర్ మాత్రమే అని రానున్న రోజుల్లో సినిమా వస్తుందని అది హిట్ అవుతుందని గంగుల నాని అన్నారు. మంచివైపు నిలబడాలని మంచి మనసుతో ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి నా కుమారుడు గంగుల నానిని గెలిపించాలన్నారు.ఆడపిల్ల మీద కేసులు పెట్టారని భూమా అఖిలప్రియ అంటుందని ఆమె మీద ఎవరు కేసు పెట్టారో సమాధానం చెప్పాలన్నారు. యువగళం సభలో ఏవి సుబ్బారెడ్డి మీద దాడి చేస్తే కేసు పెట్టారని తెలంగాణలో కిడ్నాప్ చేస్తే కేసు పెట్టారని హైదరాబాద్ లో ఏవీ సుబ్బారెడ్డి మీద హత్యాయత్నానికి పాల్పడితే కేసు నమోదు చేశారని ఆ కేసులతో మాకు ఏమి సంబంధం అని గంగుల ప్రశ్నించారు. ప్రజలు ఇలాంటివి ఒప్పుకోరన్నారు. మా కుటుంబమంతా అభివృద్ధి, సంక్షేమం కోసమే పాటుపడిందని నా కుమారుడిని ఆశీర్వదించాలన్నారు. భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కమిషన్లకు కక్కుర్తి పడి టిడిపి హయాంలో అభివృద్ధి జరగలేదని వైసీపీ ప్రభుత్వంలో ఆళ్లగడ్డ అభివృద్ధి జరిగిందన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధిలో కిడ్నాపర్లకు అవకాశం ఇవ్వద్దని ప్రజలను కోరారు.






సూర్య



ఐకమత్యంతో ముందుకు సాగుదాం..

# విజయం మనదే: వీరభద్రగౌడ్

- కొంతమందిని కలవలేకపోయినా అపార్థం చేసుకోకండి...
- చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే మన ధ్యేయం

: జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి..

**ఆలూరు, హొలగుంద, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే మనందరి ధ్యేయమని ఆలూరు తెదేపా అభ్యర్థి అయిన నేను సమయం తక్కువగా ఉన్నందున కొంతమందిని కలవలేకపోయినా అపార్థం చేసుకోకండి అని వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి లు అన్నారు. బుధవారం ఆలూరులో ఉమా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాని ముఖ్య అథితులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వైకుంఠం శివ ప్రసాద్, జ్యోతి, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రామచంద్ర నాయుడు, మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన నుండి ప్రజలు బయట పడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని చిన్న చిన్న సమస్యలను సర్దుబాటు చేసుకొని పోవాలని వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలిపారు.అలాగే సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలెండర్ లు మూడు ఉచితం అలాగే ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 అందిస్తామని నిరుద్యోగ భృతి కల్పిస్తామని తెలిపారు. టీడీపీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాం నాథ్ యాదవ్, మనేకుర్తి రాజశేఖర్,సర్పంచ్ మోహన్ రాజ్,మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, విజయ్, తిప్పయ్య, సుధాకర్, షేక్షావలి, కురువ జయరాం, నరసప్ప, సూరి, రాము యాదవ్, అంజినయ్య, నారాయణ, రంగయ్య, గోపాల్, యంకన్న, సోమశేఖర్, ఈరన్నగౌడ్, రాఘవేంద్ర, సుదర్శన్, ఉచ్చీరప్ప, సాలిసాబ్, జగన్, అంజి, అంబన్న, లక్ష్మీపతిలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు



మాట్లాడుతున్న తెదేపా అభ్యర్థి వీరభద్ర గౌడ్

# పేదల సంక్షేమమే జగనన్న అజెండా

### – వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని పత్తికొండ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి కంగాటిశ్రీదేవి అన్నారు. బుధవారం మారెళ్ళ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తూ ఇంటింటికి వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. మే 13న జరిగే పోలింగ్ రోజున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. ప్రలకు మంచి చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ప్రజల్లో జగనన్న ఆదరణ పెరుగుతున్న తరుణంలో దుష్టచతుష్టం ఓర్వలేకపోతుందన్నారు. ఎన్నికలకు ముందు సాధ్యం కాని హామీలు ఇవ్వడం చంద్రబాబుకు అలవాటేనాన్నరు. గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు. మరోసారి జగనన్నను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు టిఎండి.హుసేన్, పెండేకల్లు భాస్కర్‌రెడ్డి, తుగ్గలి



ఎన్నికల ప్రచారంలో కంగాటి శ్రీదేవి

శ్రీనివాసరెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా నగేష్‌యాదవ్, హనుమంతు, నాగభూషణ్‌రెడ్డి, గోపాలరెడ్డి, మల్లికార్జునరెడిడ, ఉమామహేశ్వరరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, బసిరెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి, మారెళ్ల సుధాకర్‌రెడ్డి, గణమద్దిలేటి పాల్గొన్నారు.

## బిసివై పార్టీ కర్నూలు ఎంపి అభ్యర్థిగా ఎల్లార్తి అర్జున్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎల్లార్తి అర్జున్ నామినేషన్ పత్రాలను బుధవారం జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారిని సృజన కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలకు గుర్తింపు లేదని అందుకే బిసివై పార్టీ ఆవిర్భవించిందని ఎంపీ అభ్యర్థి ఎల్లార్తి అర్జున్ తెలిపారు.జిల్లాలో ఉన్న బిసి లు బిసివై పార్టీని ఆదరించాలని వారు కోరారు.పాలక పక్ష నాయకుడు పెద్దిరెడ్డి తో పాటు వైఎస్ జగన్ ను దమ్ముతో ఎదుర్కొన్న ఏకై క నాయకుడు బోడె



రామచంద్ర యాదవ్ అని అటువంటి నాయకుడు స్థాపించిన పార్టీకి ఓట్లు వేయాలని వారు జిల్లా ప్రజలను కోరారు.

మరోసారి కాటసాని రాంభూపాల్‌రెడ్డిని

# ఎమ్మెల్యేగా గెలిపించండి

### కాటసాని ఉమామహేశ్వరమ్మ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కాటసాని రాంభూపాల్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించండి అని కాటసాని ఉమామహేశ్వమ్మ ప్రజలని కోరారు. బుధవారం మండల పరిధిలోని తిప్పయాపల్లె, బ్రాహ్మణపల్లె, శకునాల, గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రతిగడపకు వెళ్లి గ్రామాలను అభివృద్ధి చేసిన నాయకుడు పేద ప్రజల కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి మీకు ఎల్లవేళలా అందుబాటులో వున్నా కాటసాని రాంభూపాల్ రెడ్డి కీ ఎంపీ పోచ బ్రమహనందరెడ్డి లకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక కర్నూల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ జేసీఎస్ కన్వీనర్ లోటర్ బాషా తిప్పాయపల్లె గ్రామ సర్పంచ్ కృష్ణవేణి మాజీసర్పంచ్ హరినాథ్ రెడ్డి వైసిపి నాయకులు



రామలింగారెడ్డి,రవిచంద్రుడు మాలిక్ భాష,డ్రైవర్ భాష బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ జయభారతమ్మ వైసీపీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి బలరాముడు రవికుమార్ దేవరాజు, రవి,శకునాలా గ్రామ సర్పంచ్ జంగం రాధికా, ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులు బీరం శివరాం పుల్లారెడ్డి, శివారెడ్డి,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు ఎంపిటిసిలు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

### ప్రచారంలో బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితి

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని, వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకను ఆశీర్వదించాలని బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక 19వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ పూజేశ్వరి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. బుట్టా సాహితి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామన్నారు. చెప్పిన వాటితో పాటు చెప్పనివి కూడా ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేశామన్నారు. ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# టీడీపీకి గడ్డం నారాయణరెడ్డి రాజీనామా



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన మాజీ ఎల్ఎల్సి డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి టీడీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 ఏళ్లగా టీడీపీలో కొనసాగానని, కొన్ని కారణాలవల్ల తెలుగుదేశం పార్టీతోపాటు అధికార ప్రతినిధి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి నిర్ణయం త్వరలోనే తెలుపుతానని ఆయన స్పష్టం చేశారు. ఇదివరకు తనకు సహకరించిన టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పటిష్ట నిఘా ఉంచాలి

### : ఎన్నికల రిటర్నింగ్ అధికారి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభానికి గురిచేసే డబ్బు, మద్యం ఇతర వస్తువుల రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ అన్నారు. బుధవారం నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఫ్లయింగ్ స్వాడ్, స్టాటిక్ సర్వేయిలెన్స్, వీడియో సర్వేయిలెన్స్ బృందాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నగరంలో ప్రవేశించే వాహనాలను పరిశీలించాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు రేయింబవళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానస్పద వాహనాలు, వ్యక్తులను నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి రంగస్వామి, టౌన్ ప్లానింగ్ ఇన్‌చార్జి డిప్యూటీ సిటీ ప్లానర్ సంధ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భార్గవతేజ

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : ఫరూక్

## – 2వ వార్డు వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఎన్నికల్లో టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలకు ఓటువేసి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతామని మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా మారుస్తానన్నారు. బుధవారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో 2వవార్డు టీడీపీ నాయకులు పుంగా జాకీర్, బూత్ ఇంచార్జి ఖాదర్ కింగ్ ఆధ్వర్యంలో జబీర్, ఆసిఫ్, చోటులు, బిల్లీ ఇబ్రహీం, సునీల్, జాకీర్, బాబు, 60మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఫిరోజ్ ఆహ్వానించారు. ఈ సందరక్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గానికి సేవ చేయడం దైవ నిర్ణయంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమిగా ఏర్పడ్డాయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. నంద్యాల నియోజకవర్గంలో ఎక్కడ ప్రచారం చేసినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించి సేవచేసే భాగ్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర మంత్రిగా ఎన్ఎండి ఫరూక్ పని చేసిన అనుభవం ఉందని, సొంత నియోజకవర్గంపై అవగాహన ఉందన్నారు. గత వైసీపీ పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని, ప్రచారంలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడాలంటే ఓటు ద్వారానే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఓటువేసి కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తా**
**– మాజీ మంత్రి ఫరూక్**

రానున్న ఎన్నికల్లో గెలిచిన తర్వాత రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తానని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పోటీ పడతానన్నారు. అభివృద్ధి చేసి ప్రజల మన్ననలను పొందుతానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన, తనయుడు ఖలీల్ గోస్పాడు మండలం పసురపాడు, శ్రీరామ్‌నగర్‌లలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు పుండరీకాక్షరెడ్డి, పేరయ్య, లక్ష్మీదేవి, తులసిరెడ్డి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వరరెడ్డి అధ్యక్షతన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఫరూక్ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్ళలో నియోజకవర్గాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పదవ వంతు కూడా శిల్పా హయాంలో జరుగలేదన్నారు. నంద్యాలను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే బాధ్యతను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల శ్రీరాములు, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.


ఫిరోజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం


టీడీపీలో చేరిన యువత

**సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం**
**– ఎన్ఎండి ఫయాజ్**

రాష్ట్రంలో సైకో పాలన ఉందని రానున్న ఎన్నికల్లో సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదామని ఎన్ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు. 38వ వార్డు టీడీపీ నాయకులు తాటికొండ బుగ్గరాముడు, మరాఠీ సూరి, శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఈ సైకో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 5 సంవత్సరాలు అయినా వార్డులో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. ఏ గడప చూసినా రోడ్ల సమస్య, మంచినీటి సమస్య, డ్రైనేజి సమస్య గురించి ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్‌బాబు, హిమాం హుసేన్, ప్రసాద్‌రెడ్డి, రాఘువ, ఆర్టీసీ ప్రసాద్, జనసేన నాయకులు, నగేష్, శంకర్, షబ్బీర్ (గబ్బర్ సింగ్), నాగార్జున, అశోక్, ఓబయ్య, షాలేం తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలతో మాట్లాడుతున్న ఫరూక్ చిత్రంలో తనయుడు ఖలీల్


వైసీపీలో చేరుతున్న దృశ్యం

# వైసీపీలో చేరిన కన్నమడకల టీడీపీ కుటుంబాలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం వైసీపీ యువనేత కాటసాని శివనరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఓర్వకల్లు మండలం కన్నమడకల గ్రామంలోని టీడీపీ కుటుంబాలు 30 వైసీపీలో చేరాయి. వారికి కాటసాని శివనరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి, కార్యకర్తలకు అనునిత్యం అండగా ఉంటే కాటసాని రాంభూపాల్‌రెడ్డి నాయకత్వానికి మెచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జల విజయ్‌కుమార్, తొర్రి రమేష్, మక్కలి శ్రీను, పప్కెటికే కిట్టు పాల్గొన్నారు.

# వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా గంగుల నాని నామినేషన్

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా శాసనసభ్యులు నాని బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు, బంధుమిత్రులు నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. స్వగృహం నుంచి నాలుగు రోడ్ల కూడలి, టిబి రోడ్డు, పాత బస్టాండ్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని, సతీమణి గంగుల సారిక రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వైకాపా మైనార్టీ నాయకులు షేక్ బాబూలాల్, సీనియర్ న్యాయవాది శ్రీనాథ్ రెడ్డి, గంగుల విజయసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నామినేషన్ పత్రాలను ఆళ్లగడ్డ రిటర్నింగ్ అధికారి మల్లికార్జున రెడ్డికి గంగుల నాని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, కుమార్తె గంగుల అవంతిక రెడ్డి, గంగుల సోదరులు గంగుల మనోహర్ రెడ్డి, గంగుల సుదర్శన్ రెడ్డి, తాలుకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ లు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, వీరభద్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైసిపి నాయకులు బద్రి భాస్కర్ రెడ్డి, ఆజాద్, కేడిసిసి బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు బసాపురం అబ్దుల్ సలాం, ఇంతియాజ్, ప్రముఖ కాంట్రాక్టర్ పివిఎస్ఆర్ శివరామిరెడ్డి, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ముల్లా ఖాదర్ బాషా తో పాటు పెద్ద ఎత్తున మైనారిటీ సోదరులు, కార్యకర్తలు, అభిమానుల తో కలిసి పద హైదు వేల మంది హాజరయ్యారు


నామినేషన్‌ వేస్తున్న దృశ్యం



# వైసీపీ అరాచకత్వమే టిడిపి విజయానికి నాంది

- **నామినేషన్‌కు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజానీకమే మా బలం**
- **నామినేషన్‌కు తరలివచ్చిన ప్రజాబలంతోనే టిడిపి విజయం నిరూపితం**
- **టిడిపి సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కోడుమూరు నియోజకవర్గం లో వైసీపీ నేతలు నేతల అరాచకత్వ పాలనతో ప్రజల విసిగిపోయారని, వారి అరాచక పాలన నుండి తరిమి వేయడానికే సైకిల్ కి ఓటు వేయడానికి ప్రజలు సంసిద్ధులు అయ్యారని,టిడిపి విజయకేతనం ఎగరవేస్తుందని టిడిపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, అబ్జర్వర్ రామలింగారెడ్డి లు అన్నారు. బుధవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి నామినేషన్ కు ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహం నుండి స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాదిగా ప్రజానీకంతో ఆర్డీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ర్యాలితో రోడ్లు క్రిక్కిరిసిపోయి ప్రాంగణమంతా పసుపు జెండాలతో పసుపు మయంగా మారింది. చెయ్యెత్తి జై కొడదాం సైకిల్ కి ఓటు వేద్దాం, విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, బొగ్గుల దస్తగిరిని గెలిపించాలి వంటి నినాదాలతో పెద్ద ఎత్తున బాణ సంచని పేలుస్తూ డప్పు దరువులతో ర్యాలీ అంగరంగ వైభవంగా ముందుకు సాగింది. నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ఎం శేశిరెడ్డికి టిడిపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోడుమూరు కోటపై టిడిపి జెండా ఎగరవేస్తామని, దశాబ్దాల చరిత్రను తిరగ రాస్తామని అన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఆయాంలో అభివృద్ధి శూన్యమని చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు సీఎం గా చంద్రబాబు నాయుడుకే పట్టం కడతారని అన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో స్థానికుడు, చదువుకున్న వ్యక్తి,వివాద రహితుడు, సౌమ్యుడు అయినటువంటి బొగ్గుల దస్తగిరిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటేనే నియోజకవర్గంలో అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణానికి పదేళ్ల వైసిపి అధికారంలో తాగునీటి సమస్యను తీర్చలేదని వారు విమర్శించారు. ఇసుక మాఫియా తో సాగు, తాగునీరుకు పనులకు వైసీపీ నేతలు తిలోదకాలు ఇచ్చారని అన్నారు. త్రాగునీరు నీరు నిల్వ ఉంచడానికి హంద్రినది ప్రాంతంలో వల్కూరు నుండి లక్ష్మీపురం వరకు చెక్ డాం నిర్మించే కార్యక్రమం టిడిపి చేపడుతుందని, తాగునీటి సమస్యను తీర్చడానికి గాలి దున్న ప్రాజెక్టు నుండి కోడుమూరు వరకు పైపులైన్ ద్వారా వీటిని అందించి తాగునీటి సమస్యను రూపుమాపుతామని, అదేవిధంగా కొత్తపల్లిలో గల 80 ఎకరాల చెరువుకు నాలుగు కిలోమీటర్లనుండి పైప్ లైన్ వేసి తాగునీటి,సాగునీటి సమస్యను శాశ్వత పరిష్కారానికి టిడిపి కృషి చేస్తుందని వారన్నారు. టిడిపి నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాదిమంది నాయకులు కార్యకర్తలు అభిమానులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి బిర్యానీ బీరు సారా కూలి వంటి వాటికి తిలోదకాలు ఇచ్చి సొంత ఖర్చులతో వచ్చిన ప్రజల సంతోషంతోనే టిడిపి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందన్న సంకేతాలు నిరూపిస్తున్నాయని వారన్నారు.







# నాలుగోసారి విజయం ఖాయం

– శ్రీ మఠంలో ఎమ్మెల్యే పూజలు – వైఎస్సార్సిపి అభ్యర్థిగా నామినేషన్
– మరోసారి టీటీడీ పాలక మండలి సభ్యులు నామినేషన్





**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్**

మంత్రాలయం నియోజకవర్గం వైఎస్సార్సిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా పెద్దాయన టీటీడీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి కూడ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలనాగిరెడ్డి నినాదంతో ప్రభంజనం గళమెత్తారు. ముందుగా మండల పరిధిలోని రాంపురం గ్రామం నుంచి బయల్దేరిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నేరుగా రాఘవేంద్రస్వామి మఠం వద్దకు చేరుకొని గ్రామ దేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి అబౌడి హోటల్ చేరుకొని పెద్దాయన సీతారామిరెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి రాఘవేంద్ర సర్కిల్ వరకు ఊరేగింపు నిర్వహించారు. బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి వేర్వేరుగా నామినేషన్ పత్రాలను ఆర్.ఓ మురళీకి సమర్పించారు. వైఎస్సార్సిపి నేతలు ప్రదీప్‌రెడ్డి,గ ధరణీరెడ్డిల ఆధ్వర్యంలో రాఘవేంద్ర సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు అభివాదం చేస్తూ, తహశీల్దార్ కార్యాలయం నుంచి రాఘవేంద్ర సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవుళ్లు, ప్రజలు, నాయకులు, కార్యకర్తల అశీస్సులతో మూడుసార్లు అసెంబ్లీకి వెళ్లడం జరిగింది. అదే తరహాలోనే నాలుగోసారి కూడ అసెంబ్లికి వెళ్లడం ఖాయమన్నారు. 2019లో మాధవరం రామిరెడ్డికి నమ్మి సీఎం జగన్ కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ ఇస్తే రాఘవేంద్రరెడ్డి వెన్నుపోటు పొడిచి టీడీపీలో వెళ్లారన్నారు. స్వలాభం కోసమే బీసీలంటున్నారేతప్ప బీసీలకు చేసిందేమి లేదన్నారు. కూటమి పేరుతో ఎన్ని పార్టీలు ఒకటైనా సింహం సింగల్‌గానే పోటీ చేస్తుందని గెలుపు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం మా సోదరుడిపై పోటీ చేసి మీసాలు తిప్పుతున్నాడని, నీకు నిజంగా దమ్ము, ధైర్యంగా ఉంటే ఆలూరులో పోటీ చేయాల్సి ఉండేదని సవాళ్లు విసిరారు. చంద్రబాబు చేసిందేమ లేదన్నారు. డ్వాక్రా మహిళలకు కూడ రుణమాఫీ చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. రెండు ఓట్లు ఫ్యాన్‌కు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపిగా బి.వై రామయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఈరన్న, రోగెప్ప, సర్పంచు భీమయ్య, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలలో విజ యానికై విద్యార్థులకు శిక్షణ

**మహానంది, మేజర్‌న్యూస్:**

మహానంది ఆచార్య ఎన్‌జీ రంగ వ్యవసాయ కళాశాలలో పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకై విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. 22వ తేదినుండి నుండి 25వ తేదివరకు జరిగే ఈ శిక్షణా తరగతులు మూడవ, నాలుగవ సంవత్సరం విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని వ్యవసాయ విద్య అనంతరం పోటీ పరీక్షలలో పాల్గొని విజయం సాధించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఐకార్ ఎస్సీ, ఎస్టీ సెల్ ఉప పతనం క్రింద మంజూరైన నిధుల ద్వారా ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్‌బాబు, ఓఎస్‌ఏ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




శిక్షణా తరగతిలో మాట్లాడుతున్న కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి

# సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించుకుందాం

– ఎంపిపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి
– నియోజకవర్గంలో శిల్పా చక్రపాణి గెలుపుకు కృషి చేద్దాం

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**

–రాష్ట్రంలో కుల,మత పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకొని జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని బండిఆత్మకూరు ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం ఏ.కోడూరు గ్రామంలో స్థానిక వైసీపీ నాయకులు కైపా శ్రీనివాస్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ కుమారుడు మన్నె కుమార్‌లతో కలిసి గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాల వల్ల ప్రజలు లబ్దిపొందారని అన్నారు. నియోజకవర్గంలో శిల్పా చక్రపాణిరెడ్డిని మరలా అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధి ప్రజలు అండగా ఉండాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఇంటి దగ్గరికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి అండగా ఉండాలని మద్దతు కోరారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమం కోసం శిల్పా చక్రపాణిరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మైనారిటీలకు షాధిఖానాలు నిర్మించడం ద్వారా అలాగే ఉన్నత పదవులలో మైనారిటీ నాయకులకు పదవులు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు అయ్యపురెడ్డి, తమ్మిరెడ్డి, శివలింగ, చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి

# గురురాజాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను సత్కరించిన గురురాజ పాఠశాల యాజమాన్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో శ్రీగురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ బహుమతి ప్రధానోత్సవానికి గురురాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ దస్తగిరిరెడ్డి హాజరై పది ఫలితాల్లో 594తో పాటు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ 500 నుంచి 594 మార్కులు 214మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇదే రీతిలో భవిష్యత్తులో చక్కని ప్రతిబను కనబరుస్తూ అద్భుతమైన విజయాలను సాధిస్తూ తల్లిదండ్రుల ఆశయాలు మీ కలలను సాకారం చేసుకోవాలని సందేశాన్ని అందించారు.



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిని సత్కరిస్తున్న డైరెక్టర్ షేక్షావలిరెడ్డి

# ప్రజాశ్రేయస్సు ఇండియా కూటమితోనే సాధ్యం

– దేశానికి రాహుల్ ప్రధాని కావాలి
– ప్రజలు అవకాశం ఇస్తే పార్లమెంట్‌లో ప్రజల గొంతుకనవుతా
– నామినేషన్ దాఖలు చేసిన నరసింహ యాదవ్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

ప్రజా శ్రేయస్సు ఇండియా కూటమితోనే సాధ్యమని నంద్యాల కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. దేశానికి రాహుల్ ప్రధానిగా సేవలు అవసరమన్నారు. ప్రజలు అవకాశం కల్పిస్తే పార్లమెంట్‌లో ప్రజల గొంతుకను అవుతానన్నారు. బుధవారం ఆయన అట్టహాసంగా రెండవ సెట్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలను నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి వామపక్ష నేతలతో కలసి కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్ళారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలో స్వేచ్ఛగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ మతత్వంతో కులాలు, మతాల మధ్య చిచ్చు రగిలించి చోద్యం చూస్తుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను రూపొందించిందన్నారు. ప్రజా పాలనకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఎంపిగా గెలిపిస్తే పార్లమెంట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు సీమకు ప్రత్యేక ప్యాకేజి కోసం పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో చింతల మోహన్‌రావు, చింతలయ్య, షేక్ మహబూబ్‌బాష, సిపిఎం రమేష్, నాగరాజు, నరసింహ, ఆళ్ళగడ్డ అభ్యర్థి హుసేన్, బనగానపల్లె అభ్యర్థి బాలు యాదవ్‌తోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు



పాత్రికేయులతో మాట్లాడుతున్న లక్ష్మీ నరసింహయాదవ్

# పరిశ్రమల కోసం మెరుగైన పాలసీ తీసుకు వస్తాం

- మన ప్రాంతంలోనే యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం
- అధిక ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
రాష్ట్రంలో పరిశ్రమల కోసం మెరుగైన పాలసీని తీసుకొని వస్తామని మాజీ మంత్రి, నంద్యాల టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మన ప్రాంత యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాలు ఎక్కువ కల్పించే పరిశ్రమలకు ప్రోత్సహకాలు అందిస్తామన్నారు. నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలం జూలేపల్లె గ్రామంలో మండల కన్వీనర్ తులసిరెడ్డి గారి అధ్యక్షత ఓబుల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ విడదల చేసిన మ్యానిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత ఉద్యోగ, ఉపాధి కోసం ఇంకెన్నాళ్ళు ప్రక్క రాష్ట్రాలకు వెళ్లి బ్రతుకుతారన్నారు. ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయన్నారు. దీంతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అందుకు అనుగుణంగా పని చేస్తాం. రాష్ట్రలో యువత భవిష్యత్ కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల రూపురేఖలు మార్చడానికే ఎన్నికల్లో పోటీకి దిగానన్నారు. ఆనాడు హైదరాబాద్‌లో చంద్రబాబు నాయుడు హైటెక్ సిటి నిర్మించినప్పుడు కంప్యూటర్లు అన్నం పెడతాయా అని అప్పటి ప్రతిపక్షాలు హేళన చేశాయని గుర్తు చేశారు. నేడు 15 లక్షల మంది ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే అమరావతిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఎన్నో సమస్యలను గుర్తించామని, వాటిని పరిష్కరిస్తామన్నారు. ఆయా గ్రామాల్లో రోడ్లు, డ్రైయిన్లు వంటి మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.. పన్నుల భారంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. ఎవరు మన రాష్ట్రాన్ని, మన నియోజకవర్గాన్ని, మన పార్లమెంట్‌ను అభివృద్ధి చేస్తారో ఆలోచించి రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఎన్ఎండి ఫరూక్ కోరారు. రాబోయే ప్రజా ప్రభుత్వంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఎక్కువ ఉద్యోగాలిచ్చే సంస్థలకు ప్రోత్సాహకాలు, అవసరమైన అన్ని సహాయ, సహకారాలు తాము అందిస్తామని ఫరూక్ అన్నారు. అలాగే అందరూ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, మనోహర్‌రెడ్డి, శివరాంరెడ్డి, హుసేన్‌రెడ్డి, మరియు గోస్పాడు మండలం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఖలీల్

### శిల్పా పాలనలో కష్టాలు...కన్నీళ్లే
**- తాగునీటి కష్టాలు తీర్చలేని శిల్పా**
**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, ఖలీల్**

నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా పాలనలో కష్టాలు, కన్నీళ్లే మిగిలాయని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి జిల్లా నాయకులు ఖలీల్ అన్నారు. మున్సిపాలిటీలో ఏ వార్డులో, మండలాల్లో ఏ గ్రామంలో చూసిన ఐదేళ్లుగా సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. 13వ వార్డు మాజీ కౌన్సిలర్ మధు సాయి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 20 ఏళ్ల శిల్పా కుటుంబ పాలనలో నియోజకవర్గంలో సమస్యలు తిష్ట వేశాయన్నారు. పర్యటించిన ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, స్మశాన వాటికలు, వీధి దీపాలు, రేషన్, పింఛన్లు, ఇంటి పట్టాలు అడుగుతున్నారన్నారు. చివరికి తాగునీటి కష్టాలను తీర్చలేకపోయారన్నారు. మరో ప్రక్క ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత ప్రక్క రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, మైనింగ్, ఇసుక మాఫియా రాజ్యమేలుతున్నాయన్నారు. రానున్న ఎన్నికలో శిల్పా కుటుంబాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. అవినీతి మచ్చలేని ఫరూక్, టిడిపి ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరిని గారికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల వీరయ్య, చిలకల వెంకటేశ్వర్లు, అనుముల పుల్లయ్య, రాధాకృష్ణ, సుధాకర్, రామకృష్ణ, రమణ, హరినాథ్ చౌదర, జన సేన నాయకులు షబ్బీర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శిల్పా కార్తీక్ రెడ్డి

# ఆదరించండి అండగా ఉంటాం

**- శిల్పా కార్తీక్ రెడ్డి**

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
మరోమారు ఆదరించండి ప్రజలందరికీ అండగా ఉంటామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు శిల్పా కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండలంలోని పెద్ద దేవలాపురం, నారాయణాపురం, పరమటూరు, సంతజూటూరు, సింగవరం, సోమయాజుల పల్లె తదితర గ్రామాలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, శిల్పా అభిమానులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా శిల్పా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో శిల్పా చక్రపాణిరెడ్డిని మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తద్వారా నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాలు మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరు శిల్పన్న గెలుపుకోసం బేధాభిప్రాయాలు లేకుండా సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. తమ కుటుంబం ఎపుడూ పేదల పక్షాన నిలబడే కుటుంబమని ఎవరికీ ఏ కష్టం వచ్చినా ముందుండి సాయంచేసే కుటుంబమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి తాము ఎపుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మండల కన్వీనర్, బారెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీ దేశు వెంకటరామిరెడ్డి, జేసీయస్ మండల కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, దీపుకాంత్ రెడ్డి, అవుటాల నాగేశ్వర రెడ్డి, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి భిక్ష

**- బుధూరులో టీడీపీ నుంచి వైసీపీలో 300 కుటుంబాలు**
**- బాలనాగిరెడ్డి గెలుపుకోసం కృషి**



టీడీపీ నాయకులను వైసీపీలోకి ఆహ్వానిస్తున్న సీతారామిరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**
మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు గ్రామంలో 300 కుటుంబాలు వైసీపీలో చేరడంతో టీడీపీకి షాక్ తగిలింది. టీడీపీ సీనియర్ నాయకులు బుధూరు లక్ష్మీకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, నర్సిరెడ్డి, విక్రమ్ సింహారెడ్డిలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. టీటీడీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి, వైసీపీ నేతలు భీమ్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువ నాయకులు విజయ సింహారెడ్డి మాట్లాడుతూ, సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం జరిగిందని, మే 13న జరిగే ఎన్నికల్లో బాలనాగిరెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. ముందుగా సీతారామిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. గ్రామంలో వెలసిన లక్ష్మమ్మవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గజమాలతో టీటీడీ ఛైర్మన్‌ను సన్మానించారు.

# చంద్రబాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ

**హొళగుంద,మేజర్‌న్యూస్:**
టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని టీడీపీ నాయకులు తిప్పయ్య,గోవిందగౌడలు అన్నారు. బుధవారం సాయంత్రం బీసీ కాలనిలో ప్రచారం చేస్తూ ఎంపీ అభ్యర్థి నాగరాజును,ఆలూరు స్థానం టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యాక్రమంలో పార్టీ నాయకులు గవిసిద్ధప్ప,వీరనగౌడ,బసవ,తిక్కస్వామి,హనుమంతు,జంగాలి రామాంజినేయులు,సురేశ్, మోహిన్,కార్యాకర్తలు తెలిపారు.



బీసీ కాలనిలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

# కొనసాగిన నామినేషన్ల పర్వం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:**
మంత్రాలయం నియోజకవర్గం నామినేషన్ల పర్వం బుధవారం కొనసాగింది. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలనాగిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్ యశోదమ్మ నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థి ఎన్. రాఘవేంద్రరెడ్డి తరఫున కురువ రామకృష్ణ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా రామకృష్ణారెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలుఏ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మురళీకృష్ణ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆర్.ఓ మురళీకృష్ణ తెలిపారు.



కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న మురళీకృష్ణ



నామినేషన్ పత్రాలను అంద జేస్తున్న యశోదమ్మ

సూర్య



# ఎన్నికల్లో శిల్పా సత్తా చూపిస్తాం



వైసీపీ మ్యానిఫెస్టోను వివరిస్తున్న శిల్పా నాగినిరెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
రానున్న ఎన్నికల్లో శిల్పా కుటుంబం సత్తా ఏమిటో రుచి చూపిస్తామని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. నంద్యాల ప్రజలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రయత్నిస్తే కోర్టుకు వెళ్ళింది తెదేపా కాదా అని ప్రశ్నించారు. నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు ఫరూక్ హాయాంలో జరగని అభివృద్ధిపై వాస్తవాలు మాట్లాడితే తమపై పరుష పదజాలాన్ని ప్రయోగించడం ఆయన పెద్దరికానికే వదలి పెడుతున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 36వ వార్డులో కౌన్సిలర్ శిల్పా నాగినిరెడ్డితో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. గడచిన మూడేళ్ళలో నాడు నేడు క్రింద పాఠశాలల పునర్వైభవం, పార్కులు, అర్బన్ హెల్త్ సెంటర్లు, సచివాలయాలు, ఆర్‌బికె సెంటర్లు, మిల్క్ కేంద్రాలను వార్డు, గ్రామాల్లో



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా రమాదేవి

**– ఇళ్ళ పట్టాలపై కోర్టుకు వెళ్లింది తెదేపా కాదా**
**– వాస్తవాలు మాట్లాడితే తమపై పరుష పదజాలమా**
**– ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శిల్పా రవి**

ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల నుంచి హైదరాబాద్ వరకు నేషనల్ హైవే, నంద్యాల నుంచి జమ్మలమడుగు వరకు నేషనల్ హైవే, నంద్యాలలో టిటిడి ఏసి కళ్యాణ మండపం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఒక ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో రూ. కోట్లతో అభివృద్ధి చేశానని, ఫరూక్ 21 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఏమి చేశారని ప్రశ్నించారు. వాస్తవాలను ప్రస్థావిస్తుంటే మీసం ఉంటే మగాడివంటూ మాట్లాడటం పెద్ద మనిషికి తగదన్నారు. ఇళ్ళ స్థలాలపై కోర్టుకు వెళ్లి గెలిచి తన సత్తా ఏమిటో చూపిస్తానన్నారు. ఫరూక్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా ప్రజల కోసం ప్రజల వద్దకు వెళ్ళారా అని ప్రశ్నించారు. ఆఖరి ఎన్నికలని అభ్యర్థిస్తున్నారన్నారు. ఆయనకు ఓటు వేస్తే ప్రజల వద్దకు రారన్నారు. ఈ కార్యక్రమంలో విజయేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, దామోదర్‌రెడ్డి, సత్యం, పుల్లయ్య, రవి, శేషు, సుబ్బయ్య, శశికళారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం వైసీపీ విజయానికి బాటలు – శిల్పా నాగినిరెడ్డి

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టారని రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి అవే బాటలని శిల్పా నాగినిరెడ్డి అన్నారు. 33వ వార్డులో కౌన్సిలర్ ఎద్దు మనోరంజని, వార్డు ఇన్‌చార్జి ఎద్దు రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాలు కరోనా కాలంలో ఇబ్బందులు పడ్డామని, మిగలిన మూడు సంవత్సరాల్లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అభివృద్ధి కోసం పాటు పడ్డారన్నారు. నంద్యాలలో మెడికల్ కళాశాల, ఐటిఐ, ఎపి మోడల్ స్కూల్, సూపర్‌స్పెషాలిటి హాస్పటల్ ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజల మౌళిక వసతుల కల్పన చేపట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని నంద్యాలను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డా.మనోజ్, ప్రవీణ్, శేఖర్, ప్రసన్న రావు తదితరులు పాల్గొన్నారు.

**25 సంవత్సరాలుగా శిల్పా సేవా సమితితో సేవలు**
**– శిల్పా మోహన్‌రెడ్డి సతీమణి రమాదేవి**

నంద్యాలలో శిల్పా సేవా సమితిని ఏర్పాటు చేసి 25 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామని శిల్పా రమాదేవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె నంద్యాల మండలం మునగాల గ్రామంలో పర్యటించారు. వైసీపీ నాయకులు రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, హుసేన్‌రెడ్డి, నాగ పుల్లయ్యల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమెకు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను



ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం

వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో తండ్రి శిల్పా మోహన్‌రెడ్డితో శిల్పా రవి పోటీ పడుతున్నారన్నారు. మోహన్‌రెడ్డి హాయాంలో నంద్యాలలో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. నేడు ఎమ్మెల్యే రవి వాటిని కొనసాగిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపించారన్నారు. ఇందుకు నంద్యాలలో మౌళిక వసతుల కల్పనే ఉదాహరణ అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శిల్పా రవి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.

**అర్హులందరికి సంక్షేమ పథకాలు – శిల్పారెడ్డి**

నంద్యాల నియోజకవర్గంలో అర్హులందరికి సంక్షేమ పథకాలను అందించామని, నియోజకవర్గంలో అభివృద్ధిని చేపట్టామన్నారు. గోస్పాడు మండలం జిల్లెల్లలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి, అన్నయ్య శిల్పా రవి అన్న హాయాంలో నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అన్ని ప్రాంతాలను సమదృష్టితో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శిల్పారెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న పోచ

## భారీ మెజార్టీతో గెలుస్తా

**– అట్టహాసంగా పోచా నామినేషన్**

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తానని ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో 2 లక్షల పై చిలుకు ఓట్లతో గెలిచానని, ఈ ఎన్నికల్లో అంత కంటే భారీ మెజార్టీతో గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాలలో బుధవారం ఆయన అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఎంపి కార్యాలయం నుంచి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీ పద్మావతినగర్ మీదుగా టెక్కె, సాయిబాబానగర్, నూనెపల్లె బ్రిడ్జి మీదుగా సాగింది. నామినేషన్ దాఖలు అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రెండవసారి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే తమను భారీ మెజార్టీతో గెలిపిస్తా యన్నారు. సీఎం జగన్‌ను రెండవసారి ముఖ్య మంత్రిగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నంద్యాల జిల్లాలో 7 అసెంబ్లీతోపాటు ఎంపి అభ్యర్థిగా తానుగెలుపొందడం ఖాయమన్నారు.



పోచాను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**సాదాసీదాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి**

# గోకల్ నామినేషన్ దాఖలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోపవరం గోకుల్‌కృష్ణారెడ్డి తన నామినేషన్‌ను బుధవారం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. ముందుగా తన సొంత గ్రామమైన భీమవరం గ్రామంలో కుటుంబ సభ్యులు ఆశీర్వదించగా సాదాసీదాగా బయలుదేరారు. నంద్యాలలోని ఆంజనేయ స్వామి దేవాలయం, మహానందీశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వాదాలు పొందారు. నామినేషన్ అనంతరం గోకుల్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా జాతీయ పార్టీ




నామినేషన్ వేసి వస్తున్న గోకుల్‌కృష్ణారెడ్డి



నంద్యాల ప్రథమనందీశ్వర ఆలయంలో అభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోకుల్‌కృష్ణారెడ్డి

కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాకు ఇష్టమైన పార్టీ అని, వారి కుటుంబ సభ్యులకు ఇష్టమైన పార్టీ అని తెలిపారు. చిన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసి ఇదే పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం మరువలేనిదన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున తన కుటుంబ సభ్యులు ఎన్నో పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేశారని తెలిపారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి నేషనల్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.

# నంద్యాల జిల్లా కేంద్రం రూపురేఖలు మార్చాం



మాట్లాడుతున్న మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి

**– ఎన్నికల్లో అలివికాని హామీలు**
**– నంద్యాలలో వైసీపీ జెండా ఎగురవేస్తాం**
**– ఎమ్మెల్యే శిల్పా రవి**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**
నంద్యాల జిల్లా కేంద్రంగా మారిన తర్వాత రూపురేఖలు మార్చామని ఎమ్మెల్యే శిల్పా రవి అన్నారు. ఎన్నికలు వచ్చాయని టీడీపీ అలివికాని హామీలను ఇస్తుందన్నారు. అధికారం చేపట్టాలన్న ఏకైక లక్ష్యంతోనే ఓ వైపు సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. నంద్యాలలో వైసీపీ జెండాను ఎగుర వేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 22వ వార్డులో ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వైసీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఫరూక్ అధికారంలో ఉన్నప్పుడు ఏమి అభివృద్ధి చేశారో చెప్పలేని పరిస్థితి కనబడుతుందన్నారు. గతంలో టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. మంచి చేసిన వైసీపీ వైపే మద్దతు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో ఫ్యాన్ గాలి వీస్తుందన్నారు. 175 స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజు, కృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, రాజశేఖర్, సతీష్, శ్రీదేవి, మున్నా, వెంకటేశ్వర్లు, చలమయ్య, అల్లూరయ్య, బసిరెడ్డి, రంగనాయకులు, ప్రభాకర్‌రెడ్డి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి – మాజీ మంత్రి శిల్పా**
**36 వార్డు నుంచి వైసీపీలో చేరిన యువకులు**

నంద్యాల పట్టణం 36వ వార్డు నందు వైసీపీ నాయకుడు జయప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి సహకరించాలని ఇప్పటి వరకు నంద్యాలలో వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడు జరగనంత అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని మీరందరూ కూడా వైసీపీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలన్నారు. మే 13వ తేదీన జరుగబోవు ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి , ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. మీ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారు నాగ శేషు, శివ, మబు, శివయ్య, సుబ్బయ్య, మనిష్, నూర్, ఖలీల్ బాష, అంజి, సలీం, కుటుంబ సభ్యులు చేరారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

# ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్**

**నందికోట్కూరు, మేజర్‌న్యూస్ :**
నేను మీ వాడిని ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని నందికోట్కూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. బుధవారం నందికోట్కూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దారా సుధీర్ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి వైసీపీ నాయకులు ఎక్కాలదేవి చంద్రమౌళి ఆయన వెంట ఉన్నారు. మొదటగా బ్రహ్మంగారి మఠం వద్ద గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి పటేల్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దారా సుధీర్ మాట్లాడుతూ తన నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడం ఆనందంగా ఉందాన్నారు. ఇది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, బైరెడ్డి సిద్దార్థరెడ్డిపై ప్రజలకు ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఐదు సంవత్సరాలలో పరిపాలనలో మీకు మంచి జరిగింటే వైసీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండని అన్నారు. పేదలందరికి విద్య, వైద్యం, ఉచితంగా అందంచడమే కాకుండా పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించి నందికోట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ దారా సుధీర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. వైసీపీ పార్టీ అభ్యర్థి సంక్షేమం, అభివృద్ధి గురించి చెప్పి ఓట్లడుగుతుంటే టీడీపీ మాత్రం జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. నాలుగు సంవత్సరాల ఆరు నెలలు కనిపించని టీడీపీ నాయకులు ఎన్నికలు అనగానే ఒకరి తరువాత ఒకరు నియోజకవర్గంలో దండుపాళ్యం బ్యాచ్‌లాగా దిగుతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీలో ఒక నాయకుడు ప్రతి ఒక్కరిని విమర్శిస్తునే ఉంటాడు. ఆఖరికి వాళ్ళ పార్టీలోని నంద్యాల పార్లమెంట్ పరిధిలోని శాసన సభ అభ్యర్థులపైన సెటైర్లు వేశారని అన్నారు. మా గ్రామంలో ఓ నాయకుడు ఎవరైనా గౌరు వెంకటరెడ్డిని కలిసి వస్తే వారి ఇంటికి తాళం వేసేవారు, ఇప్పుడు ఆయన పాణ్యంలో వాళ్ళతో కలిసి తిరుగుతున్నారు. ఇప్పుడు వాళ్ళ ఇంటికి తాళం వెయ్యాలా వద్దా అని ప్రశ్నించారు? పేదోడికి ఓ న్యాయం పెద్దోడికి ఓ న్యాం ఇదేనా వారి నీతి అని ఆరోపించారు. తాను రాజకీయాలను అడ్డుపెట్టుకొని సంపాదించాలని అనుకోవడంలేదని అలాంటి వారు ఎవరైనా ఈ నియోజకవర్గంలో ఉన్నారంటే వారు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మాండ్ర శివానందరెడ్డిలు అని అన్నారు. అనంతరం దారా సుధీర్ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి దాసుకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దాసి సుధాకర్‌రెడ్డి, పర్వతనేని యుగంధర్‌రెడ్డి, నంది కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న దారా సుధీర్



ప్రచారంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు



దారా సుధీర్ నామినేషన్‌కు హాజరైన అశేశ జనవాహిని

## శ్రీలక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర వేడుకలు



శ్రీలక్ష్మి నృసింహ స్వామి వార్లకు హారతులు ఇస్తున్న అర్చకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల పట్టణంలోని తెలుగుపేటలో వెలసిన శ్రీలక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో స్వామివార్ల జన్మ నక్షత్రం స్వాతి పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు మధుసూధన్‌రాయల్ తెలిపారు. బుధవారం ఆలయంలో స్వామివార్లకు అర్చకులు తెల్లవారుజామున అభిషేకం, పంచామృతాలతో అభిషేకం, స్నపన తిరుమంజనం సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు మహామంగళహారుతులు ఇచ్చారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

# గజ్జహళ్లిలో కమనీయం లంకాదహనం







లంకాదహనంలో వివిధ ఆకృతిలో బాణాలను కాల్చుతున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో శ్రీ పోతులింగేశ్వరస్వామి జాతర మహోత్సవాల భాగంగా బుధవారం లంకాదహన కార్యాక్రమం కమనీయంగా జరగింది. దేవాలయ ప్రాంగణంలో వివిధ ఆకృతి బాణాలను ఏర్పాటు చేసి కాల్చడంతో భక్తులకు కనువిందు కలిగింది. భక్తులు లంకాదహన కార్యాక్రమాన్ని ఆసక్తిగా చూసి ఆనంద పడ్డారు. కార్యాక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హజరైయ్యారు.

## హొళగుందలో వైభవంగా హనుమాన్ శోభయాత్ర

**★ భారీ ఊరేగింపు..జై శ్రీరామ్ అంటు చిందులు వేసిన యువత**



ఊరేగిస్తున్న హనుమాన్ విగ్రహామూర్తి

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
హొళగుందలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం శోభయాత్ర కార్యాక్రమం వైభవంగా నిర్వహించారు.స్థానిక కోటా వీధిలో ఉన్న బాలాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్‌కు ప్రత్యేకంగా పూజలు చేసి విగ్రహా మూర్తిని ట్రాక్టర్‌లోపెట్టుకుని డప్పులతో స్పీకర్లతో గ్రామ పురవీధ గుండా భారీ ఊరేగింపు కార్యాక్రమం నిర్వహించారు.యువత జై శ్రీరామ్ ..భజరంగ్..జై హనుమాన్ అంటు నినాదాలు చేస్తూ జెండాలను పెట్టుకుని కేరింతలతో చిందులు వేశారు. శోభయాత్రను సంబరంగా జరుపుకున్నారు. శోభయాత్ర కార్యాక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలూరు,ఆదోని సిఐలు వెంకటేశ్వర్లు,నిరంజన్‌రెడ్డి,ఎస్ఐలు పెద్దయ్య నాయుడు,నాగేంద్రంపోలీసులు గట్టి బంధోబస్తును నిర్వహించారు.దేవాలయంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.



శోభయాత్రలో యువత కేరింతలు

## యువత ఓటే రాష్ట్ర భవిష్యత్తు

**– 12వ వార్డు నుంచి టీడీపీలో చేరిన యువత**



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
యువత ఓటు మీదే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడిందని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. టీడీపీలో చేరిన 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, శ్యామ్‌సుందర్ గుప్తా ఆధ్వర్యంలో 12వ వార్డు నుంచి యువత టీడీపీలో చేరారు. జయాకర్, అమృత్, రమేష్, సురేంద్ర, చరణ్, సురేష్‌తోపాటు వంద మంది యువత ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ సమక్షంలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఫరూక్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ఎంతో ముఖ్యమన్నారు. సైకోతో పోరాడుతున్నామన్నారు. భవిష్యత్తు కోసం బాధ్యతను యువత తీసుకోవాలన్నారు. మొదటిసారి ఓటు వినియోగించుకునే యువతకు టీడీపీ తరుపున అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. యువత ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బానిసత్వం వదిలి ప్రజాస్వామ్యంలోకి రండి : బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
బానిసత్వం వదిలి ప్రజా స్వామ్యంలోకి రావాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. అవుకు మండలం కొండమీదిపల్లెలో ఒకటైన కొండమనాయునిపల్లెవాసులు బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా టీడీపీలో చేరారు. స్థానిక టీడీపీ నాయకులు నాగిరెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో ర వి నాయక్, కోనేటి పెద్దన్న, నొస్సం మోహన్, రామకృష్ణ, హనుమాన్ నాయక్, శివుడు నాయక్, నాగరాజు, నారాయణస్వామి, శంకర్, చిన్న బాల సుంకన్న, శ్రీరాములు యాదవ్, రాజశేఖర్ యాదవ్, మల్లేష్‌యాదవ్, నాగేంద్ర యాదవ్, భాస్కర్, లింగమయ్య తదితర కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే బీసీ ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎవరో ఒక నాయకుడు చెబితే ఆ నాయకుడి కనుసన్నల్లో బ్రతికారని వీరికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవని ఈ ఆధిపత్యంతో ప్రజా స్వామ్య వ్యవస్థలో స్వాతంత్ర్యం వచ్చినా కూడా ఇంకా బానిసత్వంతో నలిగిపోయే గ్రామాలు ఉన్నాయని అలాంటి గ్రామాలు అవుకు మండలంలో కొండపైన – 3, కింద 3 గ్రామాలు ఉన్నాయన్నారు. వారికి ఓటు వేసేందుకు కూడా సదరు నాయకులు స్వాతంత్ర్యం ఇవ్వడం లేదని ఇకనైనా బానిసత్వం వీడాలని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.



పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

## నవరత్నాలు కాదు నవ మోసాలు : మాజీ ఎమ్మెల్యే బీసీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నవరత్నాలు కాదని అవి నవ మోసాలు అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారంనాడు బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేట కాలనీలో ప్రజాగళం కార్యక్రమంలో టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు అంటూ ముఖ్యమంత్రి అయ్యాక వాటిని నవ మోసాలు చేశాడని అన్నారు. అమ్మవొడి పథకం కింద 15వేలు ఇస్తానని చెప్పి 13వేలు ఇస్తూ ప్రజలను మోసం చేశాడని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళా శక్తి పథకం ద్వార ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకి 1500వందల రూపాయలు అందించడం జరుగుతుందని దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 4వేల ఫించన్ అందించడం జరుగుతుందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు.

## కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేసిన బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం జనసేన, బిజేపి కూటమి అభ్యర్థిగా బుధవారంనాడు 11గంటలకు రెండవ సెట్ నామినేసన్‌ను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు సమక్షంలో ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ ర్యాలీలు, హంగామ లేకుండా నిరాడంబరంగా కుటుంబ సభ్యులు బీసీ రాజారెడ్డి, బీసీ మనోరమలతో కలిసి ఆయన నామినేషన్ వేయడం జరిగింది. బనగానపల్లె నియోజకవర్గ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకే తాను కష్టపడతానని ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తానని ఆయన తెలిపారు.

**గ్రామాలన్నీ వైసీపీ పాలన మీద తిరగబడుతున్నాయి – మాజీ ఎమ్మెల్యే బీసీ**

వైకాపా పాలనపై ఆంధ్ర రాష్ట్రంలో గ్రామాలన్నీ తిరగబడుతున్నాయని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారంనాడు స్థానిక టీడీపీ కార్యాలయంలో క్రిష్ణగిరి పంచాయితీకి 5 పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన నార్ల మద్దిలేటి రెడ్డి కుమారులు నార్ల మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జోలాపురం గ్రామం నుంచి గుడిపాటి చిన్న మద్దిలేటి, బాల మద్దిలేటి, నీలి మద్దిలేటి, మధుబాబు, దస్తగిరి, తోట చాంద్ బాష, సంకటి నాగరాజు, సంకటి రాజశేఖర్, చాకలి వెంకట రమణ, గాలి హరిబాబు, గాలి మురళీ మోహన్ తదితరులతోపాటు 40 కుటుంబాలకు చెందిన వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జరగాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.




నామినేషన్ దాఖలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

## వైకాపా అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డి నామినేషన్

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**
బనగానపల్లె శాసన సభ నియోజకవర్గానికి వై.ఎస్.ఆర్ పార్టీ అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డి బుధవారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. ఉదయాన్నే వేద పండితుల ఆశీర్వచనాలు, గోపూజ కార్యక్రమాలను పూర్తి చేసుకొని తన ఇంటి వద్ద నుంచి కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరి వెళ్లి ఆయన నామినేషన్ వేయడం జరిగింది. అభిమానులు కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలిపారు. బనగానపల్లె ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావుకు నామినేషన్‌ను వారి సతీమణి జయమ్మ , కుమారుడు ఓబుల్ రెడ్డి, కోడలు మేధాశ్రీ రెడ్డి, వియ్యంకుడు సాయిరెడ్డితో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు పెత్తందార్లకు మధ్య యుద్ధం జరుగుతుందని ఈ యుద్ధంలో పేదల గెలుపు స్పష్టంగా కనిపిస్తుందని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో సంక్షేమం పరుగులు పెడుతుందని తప్పకుండా వైకాపాకు ప్రజలు మరో ఛాన్స్ ఇస్తారని ఆయన తెలిపారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

## ఎన్నికల పర్యవేక్షణపై సాధారణ పరిశీలకులు

# పంకజ్ కుమార్, అన్నవి దినేష్‌కుమార్, పోలీసు అబ్జర్వర్ హిమాన్స్ శంకర్ త్రివేది

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు**

**నంద్యాల అర్బన్ , మేజర్‌న్యూస్:**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వేచ్ఛగా, ప్రశాంతంగా, పారదర్శకంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పర్యవేక్షణ నిమిత్తం భారత ఎన్నికల సంఘం సీనియర్ ఐఏయస్, ఐపీయస్ అధికారులను నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిధి గృహంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలు సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులుగా పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులుగా అన్నవి దినేష్‌కుమార్, శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేది జిల్లాకు చేరుకున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జరిగే ఎన్నికల నిర్వహణ,


పరిశీలకులతో మాట్లాడుతున్న కలెక్టర్, జేసి, ఎస్పీ

సంసిద్ధత, నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాలు, ఓటర్ల జాబితా, శాంతిభద్రతలు తదితర అంశాలపై నిశితంగా పరిశీలించి సూచనలు జారి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# అంతుపట్టని పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఆంతర్యం

**- రాజకీయ పార్టీల నాయకులు ఆహ్వానం**
**- స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్**

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** రాజకీయాలను శాసించే సత్తా కలిగిన బెలుం పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అంతర్యం ఏమిటో అంతు పట్టకుండా ఉంది ఆర్థికంగా , రాజకీయంగా కొలిమిగుండ్ల మండలంలో మొదటి నుంచి పట్టు కలిగిన పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డికి గ్రామాలలో మంచి పట్టు ఉంది. దీంతో ప్రస్తుతం పోతిరెడ్డిని తమ పార్టీలోకి రమ్మంటే తమ పార్టీలోకి రమ్మని వివిధ రాజకీయ పార్టీల నాయకులు , కార్యకర్తలు, పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డిని ఇటీవల కాలంలో సంప్రదింపులు , చర్చలు కొనసాగిస్తున్నారు. బెలుం గ్రామానికి చెందిన పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి కుమారులు కావడం విశేషం బెలుం గుహల ఉనికిలోకి రావడానికి అత్యంత కృషి చేసి రిటైర్డ్ డి.ఎస్.పి బాచం చలపతి రెడ్డి పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డికి స్వయాన తాత అవుతాడు. మొదటి నుంచి రాజకీయ నేపథ్యము, ఆర్థిక స్థితిగతులు బలంగా ఉండటంతో పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఒక నాయకుడుగానే సమాజంలో చలామణి అవుతూ జిల్లాస్థాయిలో మంచి గుర్తింపు పొంది ఉన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ పార్టీ తరపున ఆయన సమీప బంధువు విజయానికి అన్ని తానై నిలిచి కొలిమిగుండ్ల మండలంలో అత్యధిక ఓట్లు పోలై తీవ్రంగా కృషి చేసిన ఘనత పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డికి ఉంది. అనివార్య కారణాల వల్ల 2019 ఎన్నికల్లో అనంతరం ఎన్నికల్లో బనగానపల్లె నాయకుడు ఓటమిపాటు అయిన అనంతరం పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డిని రాజకీయంగా దూరంగా పెట్టాడు. దీంతో పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి సొంతంగా తన తండ్రి కీ.శే. రిటైర్డ్ హెడ్మాస్టర్ పోతిరెడ్డి రామ సుబ్బారెడ్డి పేరిట సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసి కొలిమిగుండ్లలోని జమ్మలముడుగు క్రాసింగ్‌లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగానే స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నాడు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వివేకానంద హై స్కూల్ విద్యార్థుల విజయ దుందుభి

**టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు అభినందన సభ**

**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాలలో 2023 -24 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా మండల, స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో పాఠశాల యాజమాన్యం అభినందించింది.. గ్రామీణ ప్రాంత విద్యా కుసుమాలుగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభా పాటవాలను ఘనంగా సన్మానించారు.. మండల, స్కూల్ టాపర్ గా వచ్చిన మూగి జస్విక 567 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో సంజపోగు సుస్మిత శ్రీ 558 మార్కులతో ప్రతిభ చాటారు. తృతీయ స్థానంలో 521మార్కులతో పాశం ప్రియాంక నిలిచారు. 512 మార్కులతో మచ్చ శృతి , 507 మార్కులతో మొల్లా సానియా, 477 మార్కులతో బస్తిపాటి సుప్రియ, 435 మార్కులతో విశ్వనాథ్, 432 మార్కులతో ఋషికేష్ 45 మార్కులతో చెల్లె రాఘవేంద్ర 393 మార్కులతో గిరి వర్ధన్.. 359 మార్కులతో అబూబకర్ పాఠశాల ప్రథమ డివిజన్లో ఉత్తీర్ణత సాధించగా . 357 మార్కులతో రామ్ చరణ్, 347 మార్కులతో శివమణి,312 మార్కులతో నరేంద్ర, 306 మార్కులతో విశ్వనాథ్, 300 మార్కులతో ఖలీల్ సెకండ్ డివిజన్లో ఉత్తీర్ణత సాధించారు,. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి గుణాత్మక విద్యను అందించి ఉన్నత స్థానంలో గ్రామీణ విద్యార్థులను నిలిపెందుకు కృషి జరుగుతుందన్నారు.. ఇందులో భాగంగానే 521నుండి 567 వరకు మార్కులతో బాలికలు అందరూ టాపర్లుగా, 477నుంచి 300 దాకా మార్కులతో ద్వితీయ స్థానాల్లో బాలురు నిలిచి ఉత్తీర్ణత సాధించారన్నారు. పట్టణ నగర ప్రాంతాలకు దీటుగా గుణాత్మక విద్యను అందిస్తూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గ్రామీణ విద్యార్థులకు అత్యున్నత మార్కులు రావటానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందించారు. విద్యార్థులకు విజయోత్సవ సభ నిర్వహించి ఉన్నత విద్యాభ్యాసానికి కూడా నాంది పలికేలా పాఠశాల యాజమాన్యం ప్రోత్సహిస్తుందన్నారు. 567 మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచిన జస్విక మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాల వల్లే తాము ఉత్తమ ఫలితాలు సాధించగలిగామన్నారు, నిరంతర కృషి విద్యార్థులను ప్రోత్సహించడం వివేకానంద ఉపాధ్యాయ బృందానికి సాధ్యమన్నారు.. విద్యతోపాటు సైన్స్ ఎగ్జిబిషన్లు మానసిక వికాసానికి అవసరమైన యోగా మెడిటేషన్ వంటి ఎన్నో ఉపయుక్తంగా ఉండే అంశాలను కూడా అమలు చేస్తూ తీర్చిదిద్దుతున్న రుణపడి ఉంటామన్నారు. 558 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిన సస్మిత మాట్లాడుతూ నర్సరీ నుండి టెన్త్ వరకు చదివిన మంచి వాతావరణంలో చదువుకున్న నేను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో టాపర్గా నిలవడం ఆనందంగా ఉందన్నారు.. ఉపాధ్యాయుల కృషి ప్రోత్సాహం మరువలేనిది అన్నారు. 512 మార్కులు సాధించిన శృతి మాట్లాడుతూ పాఠశాలలో విద్యుత్ తో పాటు మంచి వాతావరణం సామాజిక అంశాల పట్ల విస్తృత అవగాహన పాఠ్యాంశాలపై విస్తృత బోధన కలిగి ఉండటం వల్లే పదవ తరగతి పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించామన్నారు.. వివేకానంద విద్యాహర్ పాఠశాల మాకు అమ్మలాగాఅన్ని విషయాల్లోనూ తోడుగా ఉంటూ ప్రోత్సహించింది అన్నారు. ఈ అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ రాయపాటి దేవిక, ఉపాధ్యాయ బృందం బాలకృష్ణ, సురేంద్ర, అన్వర్ భాష, నారాయణ ఆచారి, షాజహాన్ జయలక్ష్మి సిరివెన్నెల, హిమప్రియ ప్రవంతి, హరిత,సునీత,జిప్రవంతి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కేఈ శ్యాంబాబు నామినేషన్కు పోటెత్తిన జనం

**-జగన్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలి-టిడిపి పార్టీ శ్రేణులతో భారీగా ర్యాలీ**
**-పచ్చజెండాలతో పసుపుమయమైన పత్తికొండ -పత్తికొండ గడ్డపై టిడిపి జెండా ఎగురవేస్తాం**


నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న కె.ఈ శ్యాంబాబు

**పత్తికొండ టౌన్ మేజర్ న్యూస్ :** జగన్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని టిడిపి అభ్యర్థి కేఈ శ్యాంబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు బుధవారం టిడిపి అభ్యర్థి కేఈ శ్యాంబాబు నామినేషన్ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డ్ ఎన్టీఆర్ విగ్రహం నుండి తప్పెట్లు మేళ తాళాలతో జన సమూహం కోలాహలతో హర్షధ్వనాలతో గుత్తి టర్నింగ్ వరకు టిడిపి పార్టీ శ్రేణులుతో భారీగా ర్యాలీ నిర్వహించారు పోటెత్తిన జనం మధ్యలో కేఈ శ్యాం బాబు నామినేషన్ వేశారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి కు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ పత్రాలు సమర్పించారు అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే మన ప్రాంతంలో త్రాగునీరు సాగనీరు అందివ్వలేదని తాగునీరు లేక చాలా గ్రామాలలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లి బిందెలు పట్టుకొని నీళ్లు తెచ్చుకునే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక మద్యము గంజాయి కు అలవాటు పడ్డారని వైసిపి పాలనలో ఈ ప్రాంతంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందన్నారు ప్రభుత్వంలో తాగునీరు సాగునీరు అందించామని అన్నారు ఈ ఐదేళ్లు పాలనలో వైసీపీ నాయకులు ఇసుక మాఫియా రియల్ ఎస్టేట్ దందాలు ఆక్రమణలు చేశారన్నారు వైసిపి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ ముఖ్యమంత్రి అయి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని మళ్లీ ఛాన్స్ ఇస్తే రాష్ట్రం అధోగతి అవుతుందన్నారు రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు టిడిపి అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు విద్యార్థులకు కాలేజీలు రైతాంగాన్ని ఆదుకుంటామని ఆయన అన్నారు పత్తికొండ గడ్డపై టిడిపి జెండా ఎగరవేస్తామని కేఈ శాంబాబు దీమా వ్యక్తం చేశారు రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి గెలుపు ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ కృష్ణమూర్తి ఎంపీ అభ్యర్థి నాగరాజు తుగ్గలి నాగేంద్ర టిడీపీ నాయకులు సాంబశివారెడ్డి బత్తిన వెంకట్ రాముడు ప్రమోద్ కుమార్ రెడ్డి రామానాయుడు తిరుపాలు సోమ్లానాయక్ బత్తిన లోకనాథ్ కడవల సుధాకర్ ముని నాయుడు పుచ్చారప్ప హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత శ్రీశైలం ప్రతి ఒక్కరి బాధ్యత

**-ఎన్ఎస్టిఆర్ ఫీల్డ్ డైరెక్టర్ బి.ఎన్. ఎన్ మూర్తి-ప్లాస్టిక్ నిర్మూలనకై సమావేశం**
**-మే 1 నుండి ప్లాస్టిక్ నిర్మూలన చర్యలు**
**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

శ్రీశైల పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని నాగార్జునసాగర్- శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ బి.ఎన్.ఎన్ మూర్తి అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు లోని బయోడైవర్సిటీ ల్యాబ్ నందు బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఫీల్డ్ డైరెక్టర్ శ్రీశైల దేవస్థానం ఈవో పెద్దిరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ,అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావ్ (మార్కాపురం),సాయిబాబా (ఆత్మకూరు),స్క్వాడ్ డిఎఫ్ఓ రామకొండారెడ్డి,శ్రీశైలం రేంజర్ నరసింహులు,వైల్డ్ లైఫ్ ఎన్జీవోస్తో కలిసి స్థానిక డిస్ట్రిబ్యూటర్స్, వ్యాపారస్తులు,మర్చంట్ అసోసియేషన్ నాయకులు వివిధ సత్రాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఫీల్డ్ డైరెక్టర్ బి.ఎన్.ఎన్.మూర్తి మాట్లాడుతూ..ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో పర్యావరణంలో అనేక మార్పులు జరిగే అవకాశం ఉందన్నారు.దిన దినాభివృద్ధి చెందుతున్న శ్రీశైల క్షేత్రానికి వేలాదిమంది భక్తులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని,వారితో పాటు స్థానిక ప్రజల వలన ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా డంపింగ్ జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు.ప్లాస్టిక్ పై అందరూ నిర్లక్ష్యంగా ఇలానే వ్యవహరిస్తే భవిష్యత్తులో మొక్కలు పెరిగే అవకాశం ఉండదని,వన్యప్రాణులు, జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు.ఇప్పటికే శ్రీశైల అడవుల్లో నెలలో లక్షల్లో ప్లాస్టిక్ నీళ్ల బాటిల్ల వ్యర్థాలు పెరిగిపోతున్నాయని,ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి గాజు నీళ్ల బాటిలా వినియోగాన్ని పెంచాలన్నారు.అటవీ శాఖ, దేవస్థానం సహకారంతో ఇక్కడే గ్లాస్ నీళ్ల బాటిల్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు పెట్టుబడుదారులు ఎవరైనా ముందుకు రావచ్చని ఎఫ్డి కోరారు.రానున్న రోజుల్లో జీరో ప్లాస్టిక్ రహితంగా శ్రీశైల ప్రాంతాన్ని మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అందులో భాగంగా స్థానిక వ్యాపారస్తులు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ నీళ్ల బాటిళ్లు తదితర ప్లాస్టిక్ ప్యాకెట్ల స్టాక్ ను ఏప్రిల్ 31 తేదీలోగా విక్రయాలు పూర్తి చేయాలన్నారు మే 1వ తేదీ నుండి కచ్చితంగా ప్లాస్టిక్ నిర్మూలన చర్యల్లో భాగంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో దాడులు జరుగుతాయని ఆయన డిస్ట్రిబ్యూటర్స్ ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్లాస్టిక్ వలన కలిగే దుష్ఫలితాలు వివరించారు.అంతకంటే ముందు పలువురు వ్యాపారస్తులు, ప్రముఖులు స్థానిక దుకాణాలలో ఉండే స్టాక్ పూర్తయ్యేంతవరకు అవకాశం ఇవ్వాలని ఫీల్డ్ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిఎస్ఓ అయ్యన్న, పర్యవేక్షకులు మల్లికార్జున రెడ్డి, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు టి.సత్యనారాయణ,నాయకులు కొత్త వెంకటేశ్వరరావు,చెంగల్ రావు, సోమిశెట్టి మల్లికార్జునరావు,చల్లా కిషోర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ మెజార్టీతో గెలువబోతున్నాం

- పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి
- వేలాదిమంది జనంతో టీడీపీ అభ్యర్థి గౌరుచరితారెడ్డి నామినేషన్



నామినేషన్ దాఖలు చేస్తున్న గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఈ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలువబోతున్నామని పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి అన్నారు. బుధవారం అశేషన జనవాహిని మధ్య ర్యాలీ నిర్వహించి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. నగరంలోని మెగాసిరి ఫంక్షన్ హాల్‌లో మొదట టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ఎత్తున ప్రజలతో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అసంఖ్యాక ప్రజానీకం మధ్య, ఉరకలు వేసే యువకుల కేరింతల నడుమ, కదలివచ్చిన పసుపు దండు, తరలివచ్చిన జనసైనికులు, బీజేపీ నాయకుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జేసీ నారపురెడ్డి మౌర్యకు నామినేషన్ పత్రాలను నందికొట్కూరు టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి సమక్షంలో అందజేశారు. అనంతరం గౌరుచరితారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈసారి గట్టిగా కొట్టబోతున్నామన్నారు. నామినేషన్‌కు తరలివచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్నికల్లో టీడీపీ విజయం తప్పక సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి చింతా సురేష్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశస్త్రకట్, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, బీజేపీ నాయకులు నాగరాజు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం



నామినేషన్‌కు వెళ్తున్న దృశ్యం

నామినేషన్‌కు అశేషంగా విచ్చేసిన

# వైసిపి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన విరుపాక్షి

**తనలో ఆత్మ విశ్వాసం నింపిన ప్రతి ఒక్క కార్యకర్తకు రుణపడి ఉంటా..**

**చిప్పగిరి,మేజర్ న్యూస్:** ఆలూరు వైసిపిఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు అశేషంగా తరలిరావడం వల్ల తనలో ఆత్మవిశ్వాసం మరింత రెట్టింపు అయ్యిందని ఆలూరు వైసీపీ అభ్యర్థి విరుపాక్షి అన్నారు.అలాగే తండ్రి నామినేషన్ కార్యక్రమానికి యువత తో కలిసి బైక్ ర్యాలీలో విరుపాక్షి కుమారులు బుసినే చంద్రశేఖర్ సోదరుడుతో పాల్గొనడంతో యువకులు మరింత ఉత్సాహం ప్రదర్శించారు.జెండాలు చేతపట్టి వైఎస్ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కేరింతలతో ఆలూరు పట్టణాన్ని మారు మోగించారు.ఆలూరు చరిత్రలో కనీవినీ ఎరుగని వైసీపీ కార్యకర్తలు, నాయకులతో నామినేషన్ కార్యక్రమానికి హాజరు కావడం దాదాపు రెండున్నర గంటల పాటు ట్రాఫిక్ స్తంభించిపోవడం తో టిడిపి శ్రేణుల్లో వణుకు పుట్టిందని వైకాపా నాయకులు తెలిపారు.మొన్న జరిగిన తెదేపా బహిరంగ సభకన్నా రెండింతల ప్రజలు,కార్యకర్తలు వచ్చారని రాజకీయ విశ్లేషకులు చర్చించు కుంటున్నారు.ఇలాగే విరుపాక్షి ప్రజల్లో దూసుకుపోతే గెలుపు అసాధ్యం కాదని ప్రచారంలో కూడా ఇప్పటికే ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి తనకు మద్దతు కోరారని మళ్లీ రెండో విడత ఇంటింట ప్రచారానికి సిద్ధం అయ్యారని అనుచరులు తెలిపారు.ఏది ఏమైనా విరుపాక్షి నామినేషన్ కార్యక్రమంతో టీడీపీ నాయకులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మరీ చర్చించుకుంటునట్లు తెలుస్తుంది. ఒక పక్క టీడీపీని వెంటాడుతున్న వర్గ విభేదాలు వైసీపీ పార్టీకి కలిసి వచ్చే అంశాలుగా ప్రజలు భావిస్తున్నారు.వైసీపీ అభ్యర్థి విరుపాక్షి కూడా ఎక్కడ గర్వానికి పోకుండా ప్రచారంలో మినిగిపోతున్నారు. ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో ఆలూరులో వైసిపి విజయం నల్లేరు మీద నడకే అని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.



యువత తో కలిసి బైక్ ర్యాలీలో బుసినే చంద్రశేఖర్ సోదరులు,



ఫ్యాన్ గుర్తు తో ప్రచారం నిర్వహిస్తున్న విరుపాక్షి

# నేడు టీజీ భరత్ నామినేషన్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా టీజీ భరత్ గురువారం నామినేషన్ వేయనున్నారు. ఉదయం 8.30గంలకు పెద్దమార్కెట్ వద్ద నుంచి భారీగా ర్యాలీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీ పెద్ద మార్కెట్, అంబేద్కర్ సర్కిల్, జిల్లా కోర్టు, కొత్తపేట నాలుగురోడ్లు, శ్రీలక్ష్మి స్కూల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సాగుతుందని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, టీజీ అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



టీజీ భరత్

## రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం

- వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాయమాటలు ప్రజలు నమ్మరు
- అఖిలమ్మలో శోభమ్మను చూడండి
- భూమా కుటుంబం కార్యకర్తలకు భరోసా



ప్రచారం నిర్వహిస్తున్న అఖిలమ్మ

**శిరివెళ్ళ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని నంద్యాల పార్లమెంట్ బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు పేర్కొన్నారు. పొత్తులో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని బోయలకుంట్ల, చెన్నూరు, ఇసుకపల్లి ప్రాంతాల్లో ఆళ్లగడ్డ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలమ్మ పిలుపు మేరకు ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామాల్లో వారికి అపూర్వ స్వాగతం పలికారు. గ్రామాల్లో పూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. అభిరుచి మధు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన పథకాలు తాను ఇస్తున్నానని స్టిక్కర్లు అంటించుకొని జగన్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి భూతద్దం పెట్టి వెదికినా కనిపించడం లేదన్నారు. వేసవికాలం గుక్కెడు మంచినీళ్లు దొరకవు కానీ, మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతుందని ఆగ్రహం. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా కుటుంబం చేసిన అభివృద్ధి తప్పా ఏమీ కనిపించడం లేదన్నారు. భూమా కుటుంబం అంటేనే కార్యకర్తలకు భరోసా అన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా అఖిలమ్మను చూసిన వారందరు శోభమ్మ గుర్తుకు వస్తుందని చెప్పడం ఇంతకన్నా అదృష్టం ఎవరికి దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలలో అఖిలమ్మను భారీ మెజార్టీతో గెలిపించి భూమా కుటుంబం రుణం తీర్చుకోవాలన్నారు.

# నంద్యాల - ఆళ్ళగడ్డ ఎన్నికలకు ఏవీ దూరం

- రెండు నియోజకవర్గాల్లో బలమైన నేత
- నంద్యాలలో పోటీ చేసిన అనుభవం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికలు అధికార ప్రతిపక్షాల మధ్య వాడివేడిగా సాగుతున్నాయి. గెలుపే లక్ష్యంగా అధికార ప్రతిపక్షాలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. నంద్యాల జిల్లాలో టీడీపీ సీనియర్ నేత ఏవి సుబ్బారెడ్డి ఎన్నికలకు దూరంగా ఉన్నారు. నంద్యాల, ఆళ్ళగడ్డ నియోజకవర్గాల్లో బలమైన నాయకుల్లో ఏవి సుబ్బారెడ్డి ఒకరు. దివంగత భూమా నాగిరెడ్డికి అత్యంత ఆప్తుడైన ఏవి సుబ్బారెడ్డి ఎన్నో ఎన్నికల్లో నంద్యాల, ఆళ్ళగడ్డ నియోజకవర్గాల్లో పని చేసిన అనుభవం ఉంది. ఆర్ఐసి మాజీ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి సార్వత్రిక ఎన్నికలు హోరా హోరీగా సాగుతున్నా రెండు నియోజకవర్గాలకు దూరంగా ఉన్నారు. నంద్యాలలో ప్రజారాజ్యం పార్టీ తరుపున పోటీ చేసిన ఆయన అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి తర్వాత రెండో స్థానాన్ని సంపాదించారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎన్‌హెచ్ భాస్కర్‌రెడ్డి మూడవ స్థానానికి పరిమితమయ్యారు. ఆయన కంటూ రెండు నియోజకవర్గాల్లో బలమైన వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయాల్లో ఉన్నప్పుడు ట్రబుల్ షూటర్‌గా పేరు సంపాదించుకున్నారు. నాగిరెడ్డి విజయాల్లో ఆయన పాత్రను ఎవరూ కాదనలేరు. తెర వెనుక రాజకీయాన్ని నడపడంలో ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉంది. అంతటి బలమైన నాయకుడిని రెండు నియోజకవర్గాలకు దూరంగా ఉండటం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. ప్రతిష్టాత్మకమైన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ప్రతి కలసి వచ్చే అంశాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. ఇరుపార్టీలు చేరికలతో ఎన్నికల వేడిని రాజేశాయి. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నా ఏవి సుబ్బారెడ్డి అభ్యర్థుల నామినేషన్లకు హాజరు కాలేదు. ఆయా అభ్యర్థులు బలమైన నేత ఏవి సుబ్బారెడ్డిని ఎందుకు కలుపుకొని పోలేకపోతున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఆళ్ళగడ్డలో భూమా అఖిలప్రియతో ఆయనకు విభేదాలు ఉన్న విషయం పాఠకులకు విధితమే. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి ఫరూక్‌తో ఎలాంటి విభేదాలు లేవు. అయినా ఆయన ఎన్నికలకు దూరంగా ఉండటాన్ని రాజకీయ విశ్లేషకులు ప్రధానంగా చూస్తున్నారు. మరి రాబోయే రోజుల్లో ఆయా అభ్యర్థులు ఏవి సుబ్బారెడ్డిని కలుపుకొని పోతారా లేదా అన్నది వేచి చూడాలి.



ఆర్ఐసి మాజీ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి

## శ్రీశైలం నియోజకవర్గంలో 9 నామినేషన్‌లు దాఖలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం 9 నామినేషన్‌లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి సుధారాణి తెలిపారు. సమాజ్‌వాది పార్టీ నుంచి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మధు, ఇంటిపెండెంట్ అభ్యర్థులుగా ఈశ్వరరెడ్డి, జయకుమార్, యన్. నాగమల్లికార్జున, టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి తరుపున షహబుద్దీన్, ఎన్ఎంఎస్‌పి పార్టీ నుంచి జి. మల్లికార్జున, ఎస్‌డి పిఐ నుంచి యునూఫ్, నవ నిర్మాణత సమాఖ్య పార్టీ నుంచి మధుగౌడు, జైభీమ్‌రావ్ భారత్ పార్టీ నుంచి ఎం సుస్మిత నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.